# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 30, డిసెంబర్ 2024 16 పేజీలు






16వ పేజీలో...

## వైకుంఠ ఏకాదశి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




16 లో..

# ఇచ్చట తలలు తీసి.. తలలు పెట్టబడును

మీరా కుటుంబంలో జన్మించలేదా..
డోంట్ వర్రీ అది మేం చూసుకుంటాం
మీపేర్లు చేర్చి "ఎఫ్ఎంసి" జారీ చేసేస్తాం
1/70 కి నిప్పుపెట్టి అది బూడిద కాగానే దాన్ని తొలగించేస్తాం
దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో ఇదీ బరితెగింపు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

దమ్మపేట మండలం మందలపల్లికి నైరుతి దిక్కులో ఓ ప్రధాన రెవెన్యూ గ్రామం ఉన్నది. ఇక్కడ నివసించే ఓ గిరిజనేతర కుటుంబం 1/70 నిబంధనలకు విరుద్ధంగా మరో గిరిజనేతర రైతు నుంచి నాల్గు సర్వే నెంబర్లలో 13ఎకరాల పైచిలుకు భూమిని కొనుగోలు చేశారు. 1970 ఫిబ్రవరి 3 వ తేదీ తరువాత ఏజన్సీలో నాన్‌ట్రైబ్స్‌మధ్యన భూక్రయవిక్రయాలు నిషేధం కదా. మరి ఈ భూమిని కొన్నవాళ్ళ పేరుతో రికార్డు మారాలంటే ఎలా ? పట్టాదారు కుటుంబంలోని వారసులకు మాత్రమే మ్యుటేషన్ పొందే అర్హత ఉంది. కొనుగోలు చేసిన వారు ఆ కుటుంబ సభ్యులు కారాయే. ఏం చేయాలి..ఈ ఆస్థిని కొనుగోలుదార్ల పేరుతో ఎలా మార్చుకోవాలి. వాళ్ళు ఇదే సందిగ్ధంలో తలమునకలౌతుంటే 2022 సంవత్సరంలో ఇక్కడ పనిచేసిన ఓ తహశీల్దార్.,ఓ ఆర్ఐ లు సంయుక్తంగా వాళ్ళకి ధైర్యం చెప్పారు.



# దేదీప్యమానంగా.. భద్రగిరి

- భద్రాద్రిలో సంతరించుకున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాల శోభ
- ఆదివారం భద్రాద్రికి పోటెత్తిన భక్తజనం
- ఘనంగా సీతారాముల నిత్యకళ్యాణం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 31న ప్రారంభం కానున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో భద్రగిరి క్షేత్రాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఆదివారం సాయంత్రం అలంకరించిన విద్యుత్ దీపాలను వెలగించారు. దీంతో కన్నులారా చూస్తూ మంత్రముగ్ధులయ్యారు. భద్రాచలం - సారపాక గోదావరి వంతెన మీద నుంచి భద్రాచలం వస్తున్న వాహనదారులకు అంత్యంత సుందరంగా భద్రగిరి కనిపించడంతో జైశ్రీరామ్ అనే నామస్మరణతో తన్మయత్వంతో పులకరించిపోయారు. ఆదివారం భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల శోభ



2 లో..

విద్యుత్ కాంతుల నడుమ వెలుగొందుతున్న దేవాలయాన్ని భక్తులు, ప్రజలు

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




8 వ పేజీలో..

# ఆదివాసీ సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసేలా కృషి చేయాలి

- -గిరిజన ఆహార పదార్థాలు అమ్ముకోవడానికి 40 స్టాల్స్ ఏర్పాటు
- -వచ్చేనెల 5వ తేదీ నుండి కరపత్రాలు, బుక్ లెట్స్ పంపిణీ చేయాలి
- -తెలంగాణ, ఆంధ్ర ఐటిడిఏ పీవోలతో కలెక్టర్ గోదావరి నది ఒడ్డున పర్యటన

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఆదివాసి గిరిజనులు ఎక్కువ శాతం నివసి స్తున్న జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లి గిరిజనుల ఆచార వ్యవహా రాలు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు భద్రాచలంకు వచ్చే భక్తులకు తెలియజేసి వారి ద్వారా ప్రపంచ స్థాయిలో భద్రాచలం పేరు మారుమోగేలా కృషి చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.



16వ పేజీలో...

# దేదీప్యమానంగా భద్రగిరి

(మొదటి పేజీ తరువాయి..)

### భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు



అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

### -ఘనంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్య పూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వైభవంగా గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామికి అష్టోత్తర పుష్పయాగం

గార్ల, డిసెంబర్29 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకులు భక్తులతో భక్తిశ్రద్ధలతో వైభవంగా అష్టోత్తర పుష్పయాగం నిర్వహించారు. ధనుర్మాస వ్రతమహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామి, అచ్యుతానందాస్వామి ఉదయం 5గంటలకు అమ్మవారలకు వేదమంత్రోత్సరణాలతో తారుపవై సేవాకాలం, నివేదన మంగళశాసనం, పాశురవిన్నపం, అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు సమర్పించి గంధం, పసుపు, కుంకులు సమర్పించి వివిధ రకాల పూలతో ఘనంగా అలంకరించి పూజామండపంలోకి వేంచేంపు చేసినారు. 10గంటలకు భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, అల్లుడు కూతురు ఉప్పల హరీష్‌కుమార్, అనుప్రియ, పిల్లలు సాయిమణికంఠ, శ్రావణి,లతో కలిసి స్వామిఅమ్మవారలకు అర్చకులు వేదమంత్రోత్సరణాల మధ్య పసుపు, కుంకుమలు, 58కేజీల 18రకాలు కలిగిన వివిధ రకాల పూలను సమర్పిస్తు భక్తిగా పుష్పయాగం చేశారు. ఈసందర్భంగా అర్చకులు రామాయణం రామాచార్యులు మాట్లాడుతు మాసానాం మార్గశిర్షోహం మార్గశిర మాసం కన్నా గొప్పది మరేది లేదని సాక్షాత్తు శ్రీకృష్ణ భగవానుడు అన్నారని తెలిపారు. సూర్యభగవానుడు ధనస్సురాశిలో ప్రవేశించిన రోజును ధనస్సుసంక్రాంతిగా పిలుస్తారని, నెలరోజులు చేసే దీక్షను శ్రీవ్రతం అంటారన్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీవ్రతంను ఆచరించి నెలరోజులు రోజుకు ఒకద్రావిడ పాశురంస్వామి వారికి విన్నపం చేసి మోక్షప్రాప్తి పొందిందని, అలానే వివాహం కాని ఆడపిల్లలు శ్రీవ్రతం చేసినా చక్కటి వరుడితో కళ్యాణం జరుగుతుందని, ఈమాసంలో అసత్యములు ఆడక, ధర్మమార్గంలోనే నడుస్తు స్వామివారి కృపకు ప్రాప్తులవుతారని సూచించారు. ఈకార్యక్రమంలో భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, కనకలక్ష్మీ, పుల్లఖండం వేణుగోపాల్, పుల్లఖండం సతీష్, పుల్లఖండం విద్యాసాగర్, చారిగొల్ల రవిదంపతులు, అత్తులూరి సత్యం రమాదేవి, అత్తులూరి భాస్కర్ దంపతులు, పబ్బిశెట్టి రంగారావు, తరంగిణి, కొదుమూరి రాకేష్ శ్రావణి దంపతులు, ప్రవీణ, హేమ, జక్కుల పాండురంగారావు భజనమండలి బృందం, మందనపు భాస్కర్‌రావు, కమల్‌అగ్రవాల్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దూత్‌పల్లిలో చోరీ

**బంగారం, నగదు అపహరణ**

**పోలీస్ స్టేషన్ ఫిర్యాదు**

చిట్యాల, డిసెంబర్ 29 (ప్రభాతవార్త:

మండలంలోని దూత్పల్లి గ్రామంలో ఆదివారం గుర్తుతెలి యని వ్యక్తులు ముక్కెర సారయ్య ఇంట్లో చోరీకి పాల్పడినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మధ్యాహ్నా సమయంలో ఇంట్లో ఎవరూ లేరు సమయంలో సారయ్య ఇంట్లో చొరబడి 20 తులాల బంగారం, రూ 90 వేల నగదును అపహరించుకుపోయినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ గార్డెన్స్‌ల ఆదివారం నిర్వహించిన సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి-సుధారాణిల మనవడు ధృతిక్ ఆర్జవ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, యూటి రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఎంపీడీవో ఎల్ భాస్కర్**

గణపురం డిసెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా చేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. మండలంలోని బుద్దారం గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని సర్వే చేస్తున్న సిబ్బందికి సూచించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిగా సహకరించి అడిగిన పత్రాలను ఇవ్వాలన్నారు. దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి హేమంత్, సీసీ బాబా, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగం కారోబార్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటమీలు సహజం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, డిసెంబర్, 29 ప్రభాతవార్త :

క్రీడల్లో గెలుపు ఓటమీ లు సహజమని, నేటి ఓటమినీ రేపటి గెలుపు కోసం పునాదులు వేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ఆదివారం ముగిశాయి. అనంతరం మండల అధ్యక్షుడు గూ ట్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం అలబడు తుందని చెప్పారు. అనంతరం విన్నర్లకు రూ 10 వేల నగదు తో పాటు మెమోటో, రన్నర్లకు రూ 5 వేల తోపాటు మెమొంటోళ్ల అందజేశారు. సమావేశంలో మార్కెట్ చైర్పర్సన్ ఉమ్మడి శ్రీదేవి, జిల్లా మండల ముకిరాల మధువంశీకృష్ణ, గాజర్ల అశోక్, చిలుకల రాజ కొమురయ్య, గడ్డం కొమురయ్య, ఒరం సమ్మయ్య, దొడ్డి కిష్టయ్య, ఎండి రాజ్ మహమ్మద్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమోళి, మార్కండేయ, కోడెల సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చిట్యాల లో డ్రగ్స్ కలకలం

**చోద్యం చూస్తున్న అధికారులు**

చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

చిట్యాల మండల కేంద్రంలో యువత డ్రగ్స్ మత్తులో తూలుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. డ్రగ్స్ నియంత్రణలో సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తులో ఉండి నియంత్రణలో పూర్తిగా వైఫల్యం చెందారని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహస్య ప్రాంతాలలో యువత నిత్యం సాయంత్రం వేళల్లో డ్రగ్స్ తీసుకొని ప్యాకెట్లను పడ వేసిన ఆనవాళ్లు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. జిల్లా, మండల అధికారులు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సులు నిర్వహించినప్పటికీ , అదుపు చేయడం లో పూర్తిగా వైఫల్యం చెందారని ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా అధికారుల స్పందించి డ్రగ్స్ నియంత్రణపై నిఘా కనబరచి, నివారించాలని మండల ప్రజలు పోతున్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బి.శివకుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :



ప్రతిఒక్కరు క్షయవ్యాధిపై అవగాహన పెంచుకొని దాన్ని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బి.శివకుమార్ అన్నారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. దేశంలో క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగసామ్యంతో వందరోజుల ముమ్మరకృషి కార్యక్రమం నిక్షయ్‌సివిర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వైద్యసిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికచేసిన క్షయవ్యాధి తీవ్రంగా ఉన్న 347జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో 9జిల్లాలు ఉన్నాయని అందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఒకటని అన్నారు. ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై చర్చించుకని అవగాహన పెంచుకుని దానిని పూర్తిగా నిర్మిలించడంలో సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో క్షయవ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తునికి వ్యాధి దగ్గేవరకు నిరంతరం సూచనలు సలహాలు ఇవ్వడం తోపాటు పోషకాహారం నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ.1000 వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# అధిక వడ్డీ ఆశ చూపి కోట్లతో ఉడాయించిన సుతారీ మేస్త్రీ

**-పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**-ముగ్గురి పై కేసులు నమోదు చేసిన నేలకొండపల్లి పోలీసులు**

నేలకొండపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త):

ఎక్కడి నుంచో బ్రతుకు తెరువు కోసం సుతారీ మేస్త్రీగా వచ్చాడు, కొద్ది రోజులు పాటు సుతారీ మేస్త్రీగా పనులు చేసాడు, రియల్ ఎస్టేట్ చేస్తూ అందరిని ఆకర్షించాడు, ఒక దుకాణం తెరిచి అందరిని నమ్మించాడు,....అంతే, అధిక వడ్డీ పేరిట జనాన్ని ఆకట్టుకున్నాడు, అంతా కల్సి అధిక వడ్డీ ఆశతో దాదాపు రూ.3కోట్ల మేరకు అప్పులు ఇచ్చారు. ఇప్పుడు సదరు మేస్త్రీ కనపడకుండా అదృశ్యమైనాడు. దీంతో అప్పులు ఇచ్చిన వారందరూ లబోదిబో మంటూ న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. దీంతో నేలకొండపల్లి పోలీసులు శనివారం రాత్రి ముగ్గురి పై కేసు నమోదు చేసారు. ఇందుకు సంభందించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా మడకశిర మండలం రోళ్ళ గ్రామమని చెప్పుకుంటూ షేక్.రఫీ అలియాస్ షేక్.ఖాజా అనే వ్యక్తి గత నాలుగేళ్ళ క్రితం సుతారీ మేస్త్రీగా బ్రతుకు తెరువు కోసం నేలకొండపల్లి వచ్చాడు. ఇక్కడ ఒక భవన నిర్మాణంలో స్థానికులతో కల్సి షేక్.రఫీ సుతారీ పనులు నిర్వహించాడు. అందరికి అనుకూలంగా, కలుపుగోలు తనంగా ఉంటూ జనాన్ని




ఆకర్షించాడు. భవన నిర్మాణం కోసం సుతారులకు అవసరమైన సామాన్లు, భవన నిర్మాణం కొరకు వినియోగించే సామానులు విక్రయించేందు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కే.పి.ఎల్ పవర్ టూల్స్ అనే పేరిట దుకాణాను ఏర్పాటు చేసాడని బాధితులు చెప్పారు. అధిక వడ్డీల ఆశ చూపి భారీగా అప్పులు చేసాడు. మొదట్లో అధిక వడ్డీకి అప్పులు ఇచ్చిన వారికి కొద్ది రోజులు బాగానే చెల్లించాడు. దీంతో అధిక వడ్డీ ఆశతో అప్పులు ఇచ్చే వారి సంఖ్య అధికమైంది. ఈ అప్పులు ఇప్పించేందుకు ఇద్దరు ముగ్గురు వ్యక్తులు మధ్యవర్తిగా ఉండి అధిక వడ్డీలకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇప్పించినట్లు తెల్సింది. డబ్బులు బాగా రావడంతో రియల్ ఎస్టేట్‌గా మారి కొన్ని ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెల్సింది. ఈక్రమంలో సదరు వ్యాపారి అద్దెకు ఉండే ఇంటి యజమాని కూడా అధిక వడ్డీకి అత్యాశపడి పెద్ద మొత్తంలో నగదును అప్పుగా ఇచ్చినట్లు సమాచారం. ప్రతి ఒక్కరి దగ్గర రూ.2లక్షలు, రూ.3లక్షలు, రూ.5లక్షలు, రూ.10లక్షలు చొప్పున అధిక వడ్డీ పేరుతో భారీగానే అప్పులు తీసుకున్నట్లు బాధితులు అంటున్నారు. ఈ అప్పులు ఇచ్చిన బాధితులలో నేలకొండపల్లి, బోదులబండ, రామచంద్రపురం, మండ్రాజుపల్లి, ఖమ్మం ప్రాంతాలకు చెందిన వారు ఎక్కవగా ఉన్నట్లు తెల్సింది. అయితే, అధిక వడ్డీలు చెల్లిస్తానంటూ భారీగా అప్పులు చేసిన షేక్.రఫీ అనే వ్యక్తి ఈ నెల 19వ తేదీ నుంచి నేలకొండపల్లి నుంచి కనిపించకుండా పోయాడు. హైదరాబాద్ వెళ్తున్నట్లు కొందరిని నమ్మించి చెప్పి వెళ్ళినట్లు తెల్సింది. వెళ్ళి పోయిన షేక్.రఫీ తిరిగి నేలకొండపల్లి రాలేదు. ఎన్ని రోజులైనా రఫీ తిరిగి రాకపోవడంతో కొందరు బాధితులు ఫోన్లు చేసిన ఫలితం లేకపోవడంతో తాము మోసపోయామని అనుమానం వచ్చింది. దీంతో అనుమానించిన బాధితులు తమకు మధ్యవర్తిగా ఉండి షేక్.రఫీకి అప్పులు ఇప్పించిన లక్ష్మణ్ అనే వ్యక్తిని గట్టిగా వత్తిడి చేసారు. లక్ష్మణ్‌ను ముందుగా పెట్టి షేక్.రఫీ పవర్‌టూల్స్ దుకాణంను నిర్వహించినట్లు బాధితులు చెప్పారు. దీంతో షేక్.రఫీకి అప్పులు ఇచ్చిన బాధితులు అందరూ నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదు మేరకు షేక్.రఫీ, లక్ష్మణ్‌తో పాటు మరొక వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై చర్చి పాస్టర్ మృతి

**అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలుగా గుర్తింపు**

మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త

అడవి జంతువుల కోసం కొంతమంది వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తగిలి ఓ చర్చి పాస్టర్ మీసాల శ్రీనివాసరావు(43)మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొంతకాలంగా గ్రామ శివారు ప్రాంతాలలో పొలాలలో అడవి జంతువుల కోసం వేటాడే కొంతమంది వ్యక్తులు పొలాల ప్రాంతాల్లో విద్యుత్ తీగల అమర్చి వేట కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు. తెలిపారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి కూడా గుర్తుతెలియని వేటగాళ్లు కొంతమంది స్థానికంగా ఉన్న పత్తి చేలలో విద్యుత్ తీగల ను అమర్చారు. దానికి సమీపంలో ఉన్న చెరువులో చేపల సాగును నిర్వహిస్తున్న పాస్టరు ఇతర సహచరులు కలిసి తెలుగులో ఎవరో చేపలు దొంగిలిస్తున్నారన్న సమాచారంతో



పరిశీలించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో అమర్చిన విద్యుత్ తీగలను గుర్తించని పాస్టర్ దాని తగలడంతో విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందాడు. అతని సహచరులుగా వెళ్ళిన వారు ఈ హఠాత్ సంఘటనతో ఆందోళనకు గురయ్యారు. విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో, సంఘటన స్థలానికి చేరుతున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన ఆమె వేటగాళ్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా పాస్టర్ మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: అడవి జంతువుల కోసం విద్యుత్ తీగల అమర్చి మాస్టర్ మృతికి కారకులైన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో అడవి జంతువుల కోసం వేసిన విద్యుత్ ఉచ్చులకు తగిలి పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో చుట్టుపక్కల గ్రామాల్లో అడవి జంతువుల వేటగాళ్లు ఎవరు అనే అంశంపై దృష్టి సారించాలని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అటవీశాఖ పోలీస్ యంత్రాంగం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉద్యమ కళాకారుడు నరాటి చంద్రమోహన్‌కు గానకోకిల అవార్డు

కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, రాష్ట్ర స్థాయి జానపద కళాకారుడు నరాటి చంద్రమోహన్‌ఉత్తమ కళాకారుడిగా అవార్డును అందుకున్నారు. ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సామాజిక కళారంగాల్లో విశిష్ట సేవ చేసిన వారికి అందించే వార్షిక పురస్కారం ఈ ఏడాది నరాటి చంద్రమోహన్‌ను వరించింది. హుస్నాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా చంద్రమోహన్ పురస్కారం అందుకున్నారు. చంద్రమోహన్



గత 25సంవత్సరాలుగా వివిధ కళ రూపాలు, సామాజిక కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమం, స్త్రీ విద్య, మూఢ నమ్మకాలపై చైతన్యం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంచే ఎన్నో పురస్కారాలతో పాటు మండల ఉత్తమ కళాకారుడిగా 2015 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చంద్రమోహన్ అందుకోవడం విశేషం. చంద్రమోహన్‌కు అవార్డు రావడం పట్ల మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పక్షాల శ్రేణులు, కళాకారులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. కాగా ప్రభుత్వం చంద్రమోహన్‌ను ఉద్యమ కళాకారుడుగా గుర్తించి కళాకారుని కోటాలో ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని పలువురు కోరారు.

## నేరాలు-దారుణాలు

# పేకాట స్థావరంపై పోలీస్‌ల దాడి

పెనుబల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత కారాయిగూడెం గ్రామంలో ఉన్న శ్రీ కృష్ణుడి గుడికి సమీపంలో ఆదివారం సాయంత్రం కొంత మంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సై తమ సిబ్బందితో అక్కడకు వెళ్ళి కోడి పందాలు నిర్వహిస్తున్న 8 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, రూ. 8150/-ల నగదు స్వాధీనం చేసుకుని పంచుల సమక్షంలో పంచనామా రికవరీ చేశారు. అక్కడి నుంచి పారిపోయిన మరో నలుగురు వ్యక్తులకు వెతికి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేకాట స్థావరంపై పోలీస్‌ల దాడి

**- ఒకరు అరెస్ట్... ఎనిమిది మంది పరార్...**



కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామ శివారులో సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడులు చేసి ఒకరిపై కేసు నమోదు చేయగా మిగిలిన వారు పరారైనట్లు ఎస్సై హరిక తెలిపారు. పేకాట స్థావరంలో ఐదు ద్విచక్ర వాహనాలు, రూ. 7,380 నగదు, 13 పేక ముక్కలు స్వాధీనపరచుకోగా హనీ పాషా అనే వ్యక్తిపై కల్లూరు పోలీస్‌లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జూదం, పేకాట, కోడిపందాలు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎలాంటి వారినైనా వదిలేది లేదని ఎస్సై హెచ్చరించారు.

# చేపల వెటకు వెళ్ళి చెరువులో పడి వ్యక్తి మృతి

కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్ళి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కల్లూరు మండలంలో చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం... ముగ్గ వెంకటాపురం గ్రామానికి చెందిన అక్కల వెంకటేశ్వర్లు (36) మహాలింగం కుంట చెరువు వద్దకు కావలాగా వెళ్ళగా ఆదివారం ఉదయం సమయంలో మెరుగు గోపి చెరువు వద్దకు వెళ్ళి చూడగా చెరువు కట్టపై చెప్పులు, చొక్కా కనబడగా అవి వెంకటేశ్వర్లు అని కేకలు వేయగా పలకకపోవడంతో అనుమానం వచ్చి చెరువులో దిగి చూడగా వెంకటేశ్వర్లు కాళ్ళకు వల చిక్కుకుని ఉండగా మృతిచెందినట్లు గుర్తించారు. భార్య ఫిర్యాదు మేరకు కల్లూరు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నారపోగు వెంకటేశ్వర్లుకు బీపీ నాయక్ నివాళి.

బోనకల్, ప్రభాతవార్త,

,స్థానిక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నారపోగు వెంకటేశ్వర్లు కు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్. శనివారం రాత్రి నారపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించాలన్న వార్త తెలుసుకొని, వారి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు. నివాళులర్పించిన వారిలో బీపీ నాయక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు, గాలి రాముడు, అరుణ్, గు వేణు,భూక్యా రమేష్ నాయక్, సిపిఎం గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, టిడిపి యువ నాయకులు గుగులోత్ కిషోర్, ఎమ్మార్పీఎస్ బాధ్యులు అశోక్, మంద నాగరాజు తదితర నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన బీసీ ఐక్యవేదిక భద్రాచలం కమిటీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను బీసీ ఐక్యవేదిక భద్రాచలం కమిటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనతో పలు విషయాలు చర్చించారు. భద్రాచలం నియోజకవర్గం లో నెలకొని ఉన్న సమస్యల గురించి ఎమ్మెల్సీ తో మాట్లాడారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్సీ మల్లన్న ఎల్లవేళలా మీతో నేనుంటా అని భద్రాచలం బిసి ఐక్యవేదిక వారికి హామీ ఇచ్చారు. బీసీలందరూ తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయాలని, పోరాటం చేస్తే సాధించలేనిది ఏదీ లేదంటూ తెలిపారు. ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో బీసీ సంఘం కన్వీనర్ బొలిశెట్టి రంగారావు, కో కన్వీనర్ కడియం రామాచారి, మేకల మల్లు యాదవ్ , కొప్పనాతి శాంతారావు , అనుగోజు నరసింహ చారి , తాళ్ల రవికుమార్, బండారు నాగేశ్వరావు , గండేపల్లి హనుమంతరావు , శ్రీధర సురేష్ కుమార్, చల్లంగి దత్తాత్రేయ, తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**-ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజేఎస్ ఇంచార్జ్ గోపగాని శంకర్‌రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఏజెన్సీలోని 5,6 షెడ్యూల్‌లో పొందు పరిచిన అంశాలను అధికారులు తప్పనిసరిగా పాటించాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు అందించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజేఎస్ ఇంచార్జ్ గోపగాని శంకర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో టీజేఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన చట్టాలు అయిన పీసా, వాల్టా చట్టాలను అధికారులు అమలు చేయాలని, ఛత్తీస్‌ఘడ్ నుంచి 50 యేండ్ల క్రితం వలస వచ్చి జీవిస్తున్న వలస ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు అందించాలని, కులధృవీకరణ పత్రాలు లేక ఎంతోమంది గిరిజన బిడ్డలు చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఉన్న ఈ సమస్యపై టీజేఎస్ వ్యవస్థాపకుడు, ఎమ్మెల్యే ప్రొఫెసర్ కోదండరామ్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళాడని, గిరిజన సమస్యల పరిష్కారానికి టీజేఎస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బీ.దేవదానం, పీ.కరుణాకర్‌రెడ్డి, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ మూల నాగిరెడ్డి, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ రేపాక రామారావు, రఘునాథపాలెం మండల కో.ఆర్డినేటర్ పున్నం సతీష్‌కుమార్, వలస ఆదివాసీల జిల్లా కన్వీనర్ మడకం చందు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించాలి

*చర్ల, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలు పరిష్కరించాలని బిఆర్‌యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో.కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని, ఆశావర్కర్లుకు జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని మర్చిపోయారని, సర్వ శిక్షా ఉద్యోగుల వారి సమస్యలు పరిష్కరించాలని, సమ్మె చేస్తున్నా పట్టించుకోని పాఠశాలలు మూత బడి విద్యార్థులకు పదోతరగతి ఇంటర్మీడియట్ పరీక్షా సమయంలో సబ్జెక్టు పూర్తి కాక అందోళన చెందుతున్నారని వాపోయారు. ఇంటు వంటి సమయం లో కూడా సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, పారిశుధ్య కార్మికులకు 3 నెలల నుండి జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి వారికి జీవితాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్న ప్రభుత్వం ప్రజా సమస్యలు వదిలేసి పేదవాడి ఇళ్లు పడకొట్టడం, రైతుల పొలాలు లాక్కోవడం, తప్పుడు కేసులు పెట్టడం ప్రజా వ్యతిరేక కార్య క్రమాలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైన 6 గ్యారంటీలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రామాలయంకు వరి కుంచల దండను అందజేత

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి తుని గ్రామస్తులు పర్యావరణ, ప్రేమికులు పాలపర్తి దాలి నాయుడు,గోళ్ళ భూపతిరావులు ఆదివారం వరి కుంచల దండను దేవస్థాన కార్యనిర్వహణాధికారికు అందజేశారు. హరిత వికాస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎంతో భక్తశ్రద్ధలతో తయారు చేసిన వరి కుంచల మాల ను రామాలయం ప్రధాన ద్వారం నకు అలంకరించుటకు అందజేసినట్లు తెలియజేశారు. ఈసందర్భంగా దేవస్థాన ఈవో రమాదేవి మాట్లాడుతూ .. తప్పినిసరిగా మాలను దేవాలయంలో అలంకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సంపత్, శ్రవణ్ కుమార్, భవాని, కత్తి శ్రీను, శ్రీనివాస రెడ్డి , నంద, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని నేడు వామపక్ష పార్టీల నిరసన

*ఖమ్మం డిసెంబర్ 29, ప్రభాత వార్త:*



కేంద్రమంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్ , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్ , ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో వామపక్షా పార్టీల సంయుక్త సమావేశం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ..ఇటీవల పార్లమెంట్ లో అమిత్ షా అంబేద్కర్ ను అవమానిస్తూ అభ్యంతర వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ఆయన చేసిన వ్యక్తులను తీవ్రంగా ఖండించారు. అమిత్ షా చేసిన వ్యక్తులకు నిరసనగా 30న ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాయకులు సిపిఐ కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, మేకల శ్రీనివాసరావు, పోటు కళావతి, సిహెచ్ సీతామాలక్ష్మి, శివరామకృష్ణ, తాటి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటికల రామకృష్ణ, సిపిఎం నాయకులు మాదినేని రమేష్, సిపిఐ మాస్ లైన్ నాయకులు ఝాన్సీ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## అమృత వర్షిణి జయరాజుకు “భారత సాహితీ రత్న“ పురస్కారం

*ఖమ్మం రూరల్ రూరల్*



మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు స్కూల్ అసిస్టెంట్ అమృత వర్షిణి జయరాజుకు భారత సాహితీ రత్న పురస్కారం 2024 కు లభించింది. ఆదివారం ముదిగొండ మండల కేంద్రంలో “పుడమి సాహితి వేదిక తెలంగాణ“ 6 వార్షికోత్సవం సందర్భంగా పుడమి రత్న జాతీయ విశిష్ట సేవ పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాహితీ రంగంలో ఎనలేని సేవలు అందిస్తున్న అమృత వర్షిణి జయరాజు కు ఈ పురస్కారం లభించింది. వీరు పలు నాటికలు గేయాలు కవితా సంపుటికలు రచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భక్త రామదాసు పదో తరం వంశీయులు కంచర్ల శ్రీనివాస్ రావు. పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ చలమల హైమావతి పుడమి సాహిత్య వేదిక అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి , చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. భారత సాహితీ రత్న పురస్కారం అమృత వర్షిణి కి లభించడం పట్ల ఖమ్మం సాహితి వేత్తలు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పర్యావరణ వేత్త కడవెండి వేణుగోపాల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ కప్ కు ప్రభుత్వ గుర్తింపునకు కృషి చేస్తా

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*




నెహ్రూ కప్‌ను ప్రభు త్వం గుర్తించేందుకు కృషి చేస్తానని భద్రాచలం శాసనస భ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివారం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 29 వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతదేవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లాంఛనంగా ప్రారంభమైంది. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన జరిగిన టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అనంతరం మైదానంలో క్రికెట్ పోటీలు రసవత్తంగా సాగాయి.మొత్తం మూడు మ్యాచ్ లు జరిగగా, మొదటి మ్యాచ్ ఉదయం పిసిసి పాల్వంచ, న్యూ స్టార్స్ కొత్తగూడెం జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పిసిసి పాల్వంచ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 134 పరుగులు చేశారు. 135 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన న్యూ స్టార్స్ కొత్తగూడెం జట్టు 13.1 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 136 పరుగులు చేసి విజయం సాధించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో చర్ల బ్లూ స్టార్ జట్టు, ఫ్రెండ్స్ లెవెన్ సారపాక జట్టుతో తలపడగా.. చర్ల బ్లూ స్టార్ జట్టు 18 పరుగుల తేడాతో గెలిచింది. సాయంత్రం జరిగిన మూడో మ్యాచ్లో ప్రతాప్ లెవెన్ మణుగూరు జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 8 వికెట్ల నష్టానికి నిర్ణీత 12 ఓవర్లలో 87 సాధించింది. భద్రాచలం,భద్రాద్రి క్రికెట్ అకాడమీ జట్టు 7.4 ఓవర్లలో కేవలం ఒక వికెట్ నష్టానికి 90 పరుగులు సాధించి ఘనవిజయం సాధించింది. మ్యాచ్ అనంతరం జరిగిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును భద్రాద్రి క్రికెట్ అకాడమీ జట్టుకు చెందిన సుబ్బు కు నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి తోటమళ్ళ వెంకట సురేష్ బాబు, నెహ్రూ కప్ ఫౌండర్ తోటమళ్ళ బాలయోగి, నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాసరావు, పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ కుమార్, విద్యాసాగర్, ప్రముఖ న్యాయవాది పామరాజు తిరుమలరావు అందించారు. అదేవిధంగా ప్రారంభోత్సవ వేడుకలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### - మచ్చ వెంకటేశ్వర్లు



*జూలూరుపాడు, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని సిపిఎం పార్టీ జిల్లా మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి యాసా నరేష్ అధ్యక్షతన జరిగిన 13 మంది అమరుల 29వ వర్ధంతి కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రానికి ధర్నాకు వెళుతూ జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది అమరులయ్యారు. అమరుల ఆశయాల కనుగుణంగా రేషన్ కార్డులు ఇళ్లస్థలాల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చే పోరాటాల్లో భాగస్వాములై పోరాటం చేయడమే వారికి ఇచ్చే ఘన నివాళి అని ఆయన పేర్కొన్నారు. సొంతవారు చనిపోతేనే కొద్ది రోజులకు మర్చిపోతున్న ఈ తరుణంలో జానెడు జాగా రేషన్ కార్డు కోసం పోరాటంలో చనిపోయిన వారిని ప్రతి సంవత్సరం స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించడం సిపిఎం కే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్, లిక్కి బాలరాజు, రమేష్, భారతి, సర్ భాను, స్వరూప, రవి, బిచ్చు, మంగ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతీ ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం కోసం పాటుపడాలి

### - ప్రపంచ శాంతి దూత మధు క్రిషన్



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

ది అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం రాజమహేంద్రవరంలోని హోటల్ రివర్ బే నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత, ది అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యావేత్తగా, సామాజిక వేత్తగా చేస్తున్నా రోగుల పట్ల చూపిస్తున్న ఆప్యాయతను శ్రద్ధను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మెడికల్ బడికల శంకరమ్మకు గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు-2024 అంతర్జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డాక్టర్ అద్దంకి రాజా యోనా, విద్యా వేత్త డాక్టర్ మహాలక్ష్మి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మాదిగల దినోత్సవం



*రుద్రంపూర్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

ప్రపంచ మాదిగల దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. రుద్రంపూర్, ధన్బాద్, గౌతంపూర్‌లో దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఫిబ్రవరి 3న మందాకృష్ణ మాదిగ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి ఉందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలిగంటి బాబు, గూడెల్లి యాకయ్య, అంజి, కొంకటి కృష్ణ, ఇలియా, వినయ్, రాసపెల్లి రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలి

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



*చుంచుపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

ఈనెల 31వ తేదీ నుండి వచ్చే నెల జనవరి 2వ తేదీ వరకు హన్మకొండ, జె.ఎన్.ఎస్ స్టేడియం లో జరుగుతున్నటువంటి సీఎం కప్ అథ్లెటిక్స్ స్టేట్ మీట్ కి ఎంపికైన న్యూ స్టార్స్ అథ్లెక్స్ క్లబ్ క్రీడాకారులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభినందించడం జరిగినది. న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ టీం టీ షర్ట్ ని ఆవిష్కరించి క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి పతకాలు సాధించాలని గెలిచినా ఓడిన నిత్యం గెలుపు కోసం ప్రయత్నిస్తూనే ఉండాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు



తమ సహాయ సహకారాలు ఉంటాయి. అలాగే ఏమైనా సమస్యలు వున్నా సరే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తాము అని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు మాలోత్. నరేష్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు, సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కౌన్సిల్ మెంబర్ ఎండీ.బాబ్జి,కోచ్ మల్లికార్జున రావు, శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## ముగిసిన ఫుట్‌బాల్ టోర్నమెంట్

### - విజేతగా ఇల్లెందు జట్టు.. రెండో స్థానంలో చర్ల టీం

### - బహుమతులు అందజేసిన కేటీపీఎస్ ఏడో దశ సీఈ వెంకటేశ్వరరావు



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా పాల్వంచలోని కేటీపీఎస్ విద్యుత్ కళాభారతి గ్రౌండ్ నందు వాసు హర్ష మెమోరియల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆహ్వాన ఫుట్బాల్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిశాయి. ప్రథమ బహుమతి ఇల్లందుకు చెందిన టీం విజయం సాధించగా, ద్వితీయ విజేతగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల టీం విజయం సాధించింది. అనంతరం కళాభారతి వేదికపై జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా కేటీపీఎస్ ఏడవ దశ సీఈ వెంకటేశ్వరరావు పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు జిల్లాల స్థాయిలో రెండు రోజులపాటు జరిగిన టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలిపారు. క్రీడలు పోటీతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడాకారులు తమ ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి భవిష్యత్తులో అనేక ఆటుపోటలను ఎదుర్కొనేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కేటీపీఎస్ ఏడవదశ స్పోర్ట్స్ సెక్రటరీ మహేష్ వాసు, హర్ష మెమోరియల్ ఫ్రెండ్స్ ప్రవీణ్, సంజయ్, కచ్చా రామకృష్ణ తదితర మిత్ర బృందం సభ్యులంతా పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## గిరిబాబును పరామర్శించిన ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్



*జూలూరుపాడు, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబును ఆదివారం ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల గిరిబాబు తల్లి మృతి చెందారన్న సమాచారంతో ఆదివారం ఉదయం ఎమ్మెల్సీ తాత మధు గిరిబాబు ఇంటికి వెళ్లి లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిబాబును పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప



సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, పోలుదాసు కృష్ణమూర్తి, చావా వెంకట రామారావు, లకావత్ హేమ్లా, జవహర్లాల్ భూక్యా రాములు, పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గిరిబాబు ఇంటికి వెళ్లి పరామర్శించారు. లక్ష్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, లచ్చు నాయక్ రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి



*రుద్రంపూర్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రుద్రంపూర్ మార్కెట్ ఏరియా ఒకటో వార్డులో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. రోడ్డుపై ఉన్న చెత్తా చెదారంతో, మందు బాటిళ్లతో ఉన్న దారిని స్వచ్ఛభారత్ ద్వారా శుభ్రం చేశారు. బీజేపీ నాయకులు, ఏరియా వాసులు పరిశుభ్రత చేసి ఆ వీధిని సుందరంగా తీర్చిదిద్దారు., ఒకటో వార్డు బూత్ అధ్యక్షుడు రతన్‌లాల్ పాసి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంల మండల కార్యదర్శి బడే రమేష్; సొప్పరి క్రాంతి, పొన్నగంటి రాజు, గంట శ్రీను, మహిళా నాయకులు ;వప్న, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ ఆపరేటర్లను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**రాష్ట్ర ఈ పంచాయతీ ఆపరేటర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్**


**ఈ పంచాయతీ ఆపరేటర్... కుటుంబానికి ఆర్థిక సహాయం**



*ఖమ్మం డిసెంబర్ 29, ప్రభాత వార్త:* తెలంగాణ రాష్ట్ర ఈ పంచాయతీ ఆపరేటర్లకు శ్రమకు తగిన ప్రతిఫలం అందడం లేదని, ఉద్యోగ భద్రత ఎండమావులుగానే కనిపిస్తుందని.. ప్రమాదవశాత్తు అకాల మరణం పొందిన వారి కుటుంబాల జీవనం అగమ్య గోచరంగా మారుతున్నాయని, ప్రభుత్వాలు బాధ్యతయుతంగా తమను ఆదుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కోరారు. చింతగాని మండలంలో ఈ పంచాయతీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బుద్ధ ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా.. ఆదివారం అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మృతుడి ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి 60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖలో ముచ్చగట్టంగా పనిచేసే తమను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కనీసం ఈఎస్ఐ, పిఎఫ్, ఆరోగ్యభీమా వంటివి ప్రభుత్వాలు కల్పించకపోవడం అత్యంత శోచనీయమన్నారు. ఈ పంచాయతీ ఆపరేటర్ల బతుకులు గుదిబండలా మారిపోతున్నాయని బాధపడ్డారు. చాలీచాలని జీతాలతో బతుకు బండిని లాగిస్తున్న తమను ప్రభుత్వాలు ఆదుకోవాలని వ్యాఖ్యానించారు. మిత్రుడు... అకాల మరణం చెందడం అత్యంత బాధాకరం అన్నారు. బాధిత కుటుంబానికి ఈ పంచాయతీ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాలోత్ సందీప్, రాష్ట్ర ట్రెజరర్ దోనపర్తి ప్రణీత్ కుమార్, ఆ జిల్లా అధ్యక్షులు చెన్నారావు, జిల్లా డిపిఎం నరేష్ లతోపాటు పలువురు ఆపరేటర్లు,, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

## -నగర సంకీర్తనలో అయ్యప్పస్వామి శరణుఘోశులతో భక్తిపరవశమైన ప్రధానపురవీధులు



*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:* హరిహరసుతుడు మణికంఠ స్వామి మహాపడిపూజ మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారణ స్వాములతో గురుస్వాములు అత్యంతవైభవంగా, కన్నుల పండువగా జరుపుకున్నారు. శ్రీధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో గురుస్వాములు, 12మంది కన్నెస్వాములు మొత్తం 38మంది అయ్యప్ప మాలధారణ స్వాములు స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అయ్యప్ప పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయం ముందు తెల్లవారుజామున, మద్యాహ్నం బిక్షంకు ముందు, సూర్యస్థమయం తరువాత చన్నీటి స్నానాన్ని ఆచరించి నిష్ఠగా పూజలు నిర్వహిస్తు, సాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలను పాటిస్తు నిష్ఠగా పూజలు నిర్వహించాల్సి ఉంటుంది. స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ ఆవరణంలో శనివారం రాత్రి అయ్యప్ప మాలధారణ స్వాములు అరటిమట్టలతో గణపతి, కుమారస్వామి, అయ్యప్పస్వామి,వివిధ రకాల దేవతామూర్తులకు ప్రత్యేక గుళ్ళు నిర్మించి వివిధ రకాల పూలతో, రంగు రంగుల దీపకాంతులతో అట్టహాసంగా అలంకరించారు. ఈమహాపడిపూజకు గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయ రాముడు, తానం కొండల్‌రెడ్డి స్వామి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు స్వామి, తాళ్ళూరి రవీందర్‌స్వామి, వీరబత్తిని రాముస్వామి, రమేష్‌స్వాములు 12మంది అయ్యప్ప కన్నెస్వాములతో అయ్యప్ప స్వామికి వివిధరకాల పండ్ల రసాలతో ప్రత్యేక అభిషేకాలతో పడిపూజలు భక్తిశ్రద్ధలతో నిష్ఠగా నిర్వహించారు. అయ్యప్ప భజన బృందంతో పాటు అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొనడం భక్తితో కూడిన అలంకరణగా మారింది. భక్త భజన మండలి ముక్కోటి దేవతా మూర్తులను ఒక్కోక్కరిని గానామృతంతో తలుచుకుంటు ఆలపించిన పాటలతో భక్తులు భక్తిపరవశంలో మునిగిపోయారు. తొలుత గురుస్వాములు, అయ్యప్పస్వాములు శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయం నుండి మణికంఠస్వామిని తలమీదభూని మండల కేంద్రంలోని ప్రధానపురవీధుల గుండా నగర సంకీర్తన భక్తిగా నిర్వహించగా అయ్యప్ప శరణుఘోశులతో ప్రధానపురవీధులు భక్తిపరవశమైనాయి. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌రెడ్డి స్వామి, వల్లపుదాసువెంకటేశ్వర్లుస్వామి, తాళ్ళూరి రవీందర్‌స్వామి, వీరబత్తిని రాముస్వామి, బాణోత్‌రమేష్‌స్వామి స్వాములు పసుపులేటి రమేష్‌స్వామి, కిషోర్‌స్వామి, అరుణ్‌స్వామి, మండా శ్రీనుస్వామి, వాసుస్వామి, రోహిత్‌స్వామి. అభిరాంస్వామి, భక్తులు, జయశంకర్, సంతోష్, శ్రీకాంత్, మహిళాభక్తులు, తదితరులు తదితరులున్నారు.

# 18వ పడి వెంకటేశ్వర్లు గురుస్వామికి ఘన సత్కారం

*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:* శ్రీధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అయ్యప్ప గురుస్వాములు, స్వాములు కలిసి ఏర్పాటు చేసుకున్న పీఠం వద్ద శనివారం రాత్రి పదునెట్టాంబడీ ఏర్పాటు చేసిన మహాపడి పూజకార్యక్రమంలో 18వసారి (18వ పడి) మాలధారణ ధరించిన వల్లపుదాసు వెంకటేశ్వర్లు గురుస్వామికి దర్మపత్ని సునిత,లకు కలిపి శ్రీధర్మశాస్త్ర పీఠం గురుస్వాములు, స్వాములు, సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. తొలుత పీఠం ఆధ్వర్యంలో స్వాములు నగరసంకీర్తన నిర్వహించి, అనంతరం మహపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు గురుస్వామి 18వ పడి మాలధారణ ధరించడం మండలానికే గర్వకారణమని, అయ్యప్పకరుణించడం, 18సార్లు మాల ధారణకు అవకాశం లభించడం జన్మదన్యమని గురుస్వాములు కొనియాడారు. స్వాములు దుర్గాప్రసాద్‌స్వామి, విజయరాముడు స్వామి, కొండల్‌రెడ్డిస్వామి, రవీందర్‌స్వామి, రాము స్వామి, ఉపేందర్‌స్వామి, రమేష్‌స్వామి, మండా శ్రీనుస్వామి, అరుణ్‌స్వామి, తదితరులున్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## తొలగని ముసుగు



*చిన్నగూడూరు,డిసెంబర్29,ప్రభాతవార్త* మండలంలోని జయ్యారం గ్రామంలోని శిలాఫలకానికి గత అసెంబ్లి ఎన్నికల కోడ్ సమయంలో వేసిన ముసుగు ఎన్నికలు ముగిసి సంవత్సరం పూర్తి అయినా తొలగించలేదంటూ గ్రామస్థులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. జయ్యారం గ్రామ ప్రధాన రహదారిలో ఉన్న శిలాఫలకాన్ని రోజు ప్రభుత్వ అధికారులు చూస్తూ తమకేం తెలియదన్నట్లు వెళ్లిపోతున్నారు. ఎన్నికలు పూర్తి అయి సంవత్సరం గడిచినా ముసుగును తొలగించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

## జిల్లాకోర్టు ఏజిపిగా గార్లమండల పద్మశాలి ముద్దుబిడ్డ సునిత నియామకం



*గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:* మహబూబాబాద్ జిల్లా కోర్టు నందు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరు(ఏజిపి)గా మండల పరిధి ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ తాటిపాముల సునితను నియమిస్తు రాష్ట్రప్రభుత్వ పక్షాన న్యాయశాఖ ఉత్తర్వులు జారిచేశారు. తాటిపాముల సునిత జిల్లా కోర్టులో గత పదిసంవత్సరాల నుండి పనిచేస్తున్నట్లు ఏజిపిగా నియమితులైన సునిత పెర్కొన్నారు. గత 10సంవత్సరాలుగా నిరుపేదలకు తనవంతుగా ఉచితంగా కేసులను న్యాయపరంగా వాధించి పరిష్కరించి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని, భవిష్యత్‌లో కూడ తన బాధ్యతను నిర్వర్తిస్తానని సునిత తెలిపారు. గార్లమండలానికి చెందిన ఒక మహిళ జిల్లాకోర్టులో లాయరుగా పనిచేస్తు అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా నియామకం కావడం పట్ల పద్మశాలి సంఘం జిల్లా అద్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధానకార్యదర్శి, గార్లమండల అద్యక్షులు అలవాల రామకృష్ణ, మండల పద్మశాలి సంఘం గౌరవ అద్యక్షులు కోట ఉత్తరయ్య, గంజి.రాంబాబు, మండల కోశాధికారి గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన ఎలగం హుస్సేన్, మండల కార్యదర్శి దార్నం ముత్తయ్య, సభ్యులు చిలకనరసయ్య, వీరబత్తిని శ్రీనివాస్, జంగం శ్రీనివాస్, చిలక శ్రీనివాస్, మాచర్ల సుందర్‌కుమార్, వూరుగొండ పాండు, మెరుగు దుర్గాప్రసాద్, నాగేశ్వరావు, బేతి వెంకటేశ్వర్లు, ఎలగం సత్యనారాయణ, మాద సత్యనారాయణ, మాద రమణ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజిజడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మాజిఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, ఎస్సై షేక్ రియాజ్‌పాష, ఎంఈఓ మంకిడి వీరభద్రరావు, మండల ఉపాధ్యాయులు, గుంపెళ్ళగూడెం గ్రామపెద్దలు, తదితరులు హర్షంవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు


### సంతోషంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలి (మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు)

మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త




శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మధిర సీఐ డి.మధు ప్రజలను కోరారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ప్రజలకు ప్రత్యేకించి యువతకు నిర్దేశిత సూచనలను ఇవ్వడం జరుగుతున్నదని, ప్రజలకు ఎటువంటి ఆటంకం కలగకుండా వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు యువ తనూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే..వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగి జరిగే అవకాశం ఉంది. ఇటువంటి విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలని సూచించారు. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 31వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలని కోరారు.

అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బందికలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా ఆనందంగా జరుపుకోవాలని సీఐ కోరారు.




### మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

# 30న నల్గొండలో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయండి

బోనకల్: ప్రభాతవార్త,



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువైన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదా నంలో ఉత్సవాల ప్రారంభ సభ జరగనుందని అన్నారు. ఈ సభకు ప్రధాన వక్తలుగా సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించనున్నారని తెలిపారు. వీరితో పాటు సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల రాష్ట్ర, 99 వసంతాలు పూర్తి చేసు కుని శతాబ్దిలోకి అడుగు పెట్టిన సిపిఐ దేశ స్వాతం త్రోద్యమం మొదలు స్వాతంత్రం అనంతరం అంతరాలు లేని సమాజమే లక్ష్యంగా అనేక సమరశీల పోరాటా లను నిర్వహించడం ద్వారా దేశ, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో పీడిత, అట్టడుగు వర్గాల ప్రజలకు మరింత చెరువయ్యే విధంగా మండలంలోని ప్రతి పల్లె పల్లెకు, గడప గడపకు సిపిఐ నినాదంతో పునరంకితం కానున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన్ పవన్, సిపిఐ నాయకులు ఏనుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తపల్లి కృష్ణారావుకు పురస్కారం



కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలలో ఖమ్మం పట్టణానికి చెందిన కొత్తపల్లి కృష్ణారావు "తెలుగు వెలుగై ప్రసరించాలి" అన్న కవితకు ప్రముఖ కవులు రసరాజు,భువనచంద్ర చేతుల మీదుగా సత్కారం ఆదివారం అందుకున్నారు.విజయవాడ కొత్తపేట కెబిన్ కళాశాల ప్రాంగణంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, విజయవాడ శాసన సభ్యులు సుజనా చౌదరిల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం విజయవంతంగా ముగిసాయి.అనంతరం ఖమ్మం జిల్లా నుండి లెనిన్ శ్రీనివాస్, భూక్యా సత్యనారాయణ, కొత్తపల్లి కృష్ణారావు, కొంపెల్లి రామయ్య, 3వ సాహితీ వేదిక సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.ఈ నెల 28,29 తేదీలలో విజయవాడ కొత్తపేట లోని కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహాసభలకు కవి, మిమిక్రీ కళాకారుడు,గాయకుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు మహాకవి దాశరథి కృష్ణమాచార్య 3వ సాహితీ వేదికపై యువ కవి సమ్మేళనం నిర్వహించడం, సాహిత్య గోష్ఠుల్లో పాల్గొని తన కవితా గానాన్ని వినిపించారు.ఈ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో కొత్తపల్లి కృష్ణారావు వరుసగా 4వ సారి పాల్గొనడం విశేషం.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 104 ఎఫ్డిహెచ్ఎస్ ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొత్తపల్లి కృష్ణారావును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, సిహెచ్ఓ సుధారాణి, సూపర్‌వైజర్ రాధాకృష్ణ, ఫార్మాసిస్ట్ ఎండి సిరాజ్, స్టాఫ్ నర్స్ పుష్పలత తదితరులు కొత్తపల్లి కృష్ణారావుకుఅభినందనలు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

వీణవంక, ప్రభాత వార్త:

క్రీడాకారులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువ చైతన్య (ఫ్రెండ్స్) యూత్ క్లబ్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్ పుట్ పోటీలను ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహరాజు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్ లు కలిసి ప్రారంభించారు. సుమారు 20 క్రీడా జట్లతో పాటు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుల అరెస్టు

మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త



మధిర మండలం మహాదేవపురం గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.1810 లను, మూడు సెల్ ఫోన్లో ఉన్న స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్సై ఎన్ సంధ్య తెలిపారు. మాది పురం గ్రామానికి చెందిన కనపర్తి నరసయ్య, కనపర్తి నారాయణ, ఎల్లయ్య, జినుగు కృష్ణమూర్తి అను వారిని అదుపులోకి తీసుకున్న ట్లు ఎస్ఐ తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

మేళ్లచెరువు డిసెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, 14వ పాశురపఠనము, పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చన లు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబ oడలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భక్తులు

# కవి రచయిత "రావిరాల" కు పుడమి రత్న జాతీయ విశిష్ట పురస్కారం



మధిర డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కృష్ణాపురం సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ప్రముఖ కవి రచయిత రావిరాల బుచ్చయ్యకు పుడమి రత్న జాతీయ విశిష్ట పురస్కారాలను సత్కరించారు.ఖమ్మంలోని పుడమి సాహితీ వేదిక తెలంగాణ ఆరో వార్షికోత్సవ సందర్భంగా పుడమి సాహితీ వేదిక ఖమ్మం మరియు మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి ఖమ్మం సంయుక్తఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేస్తు న్న పుడమి సాహిత్య వేదిక అధ్యక్షుడు బాల్ రెడ్డి, మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు హేమావతి పద్మశ్రీ వనజీవి రామయ్య భక్త రామదాసు పదవతరం వారసుడు మనవడు శ్రీనివాసులు చేతుల మీదుగా బుచ్చయ్యకు జాతీయ విశిష్ట పురస్కారాన్ని శాలువా, జ్ఞాపిక, సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించడం జరిగింది. రావిరాల బుచ్చయ్యకు జాతీయ విశిష్ట పురస్కారం లభించడంతో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కమ్యూనిస్టులు మరణించినా ప్రజా హృదయాల్లో జీవించి ఉంటారు

**- ఘనంగా బరిగెల సాయిలు 6వ వర్ధంతి**

**- పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన



పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం రామవరంలో బరిగెల సాయిలు 6వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రామవం ంలోని బరిగెల సాయిలు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెత్తందారుల కబంధహస్తాల్లో నలుగుతూ పెట్టుబడిదారుల కుహన కుట్రలకు బలవుతున్న నిర్భాగ్యుల వెంట ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని, కార్మిక శ్రామిక హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. అందులో బరిగల సాయిలు ఒకరని ఆవేదన వ్యక్తం చేశారు, నాకు అత్యంత అభిమాన పాత్రుడైన మిత్రుడు సాయిలు, నేను అనేక ఉద్యమంలో పాల్గొన్నామని కార్మిక రంగంలో సాయిలు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు, వారి వారసులుగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాటానికి సిద్ధమవులని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ... బరిగేల సాయిలు సేవలు భారత కమ్యూనిస్టు పార్టీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మరవలేమని, అనతి కాలంలోనే మంచి నాయకులను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం దురదృష్టకరమని, సీపీఐ తీరని లోటుగా భావిస్తూ, అమరుల ఆశయ సాధన కోసం మరింత కృషి చేయాలని వారు కోరారు. ఈ యువజన నాయకుడు బరిగల భూపేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామవరం సిపిఐ నాయకులు కంచర్ల జమాలయ్య, మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు , భూక్యా శ్రీనివాస్, ఫహీం ఖయ్యూం, గోపి, షేక్ జలీల్, గురుమూర్తి, సురేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది

**- అయ్యప్పల పడిపూజలో పాల్గొన్న కొత్వాల దంపతులు**

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



అత్యంత నియమ నిష్ఠలతో 41 రోజులు చేపట్టే అయ్యప్పస్వామి దీక్ష ఎంతో కఠినమైనదనీ, పవిత్రమైనదని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్‌ల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెల్లవారుఝామున సూర్యోదయానికి ముందే లేచి, చన్నీటి స్నానమాచరించడంతో రోజంతా ఆహ్లాదంగా ఉంటుందన్నారు. ఒక్క పూట భోజనంతో ఆరోగ్యం బాగా ఉంటుందన్నారు. అయ్యప్పస్వామి దీక్షతో సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని కొత్వాల అన్నారు. శనివారం రాత్రి పాల్వంచ శాస్త్రి రోడ్ లోని వ్యాపారస్తులు గూడెపు లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజలో కొత్వాలతో పాటు ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. దేవాలయం పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ బరిపటి వాసుదేవరావు, ఎస్‌బీ2 ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్, అక్కపాక శంకర్ మని, రాజలింగం, బీఎన్ చారి, ఏబీ చారి, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*

మండలంలోని ఉప్పాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు వార శంకర్(50) ఆదివారం గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులును పరామార్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌పెన్షనర్స్ దైనందిని, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆదివారం భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ... పెన్షనర్ల యొక్క జీవోలు తదితర అన్ని విషయాలు కూలంకషంగా ఈ డైరీ యందు పొందుపరిచి ఉన్నాయని కావున ఈ డైరీ ని ప్రతి ఒక్క పెన్షనరు తీసుకోవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని డైరీలో అనేక విషయాలు పొందుపరచడం వల్ల ప్రతి పెన్షనర్‌కు కరదీపికగా ఉపయోగపడుతుందని, కావున తప్పనిసరిగా ప్రతి పెన్షనరు చేతిలో ఉంచుకొనుట ఎంతైనా అవసరం అన్నారు. అలాగే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా మీ వెన్నంటి ఉంటానని తెల్ల వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ,డివిజన్ నాయకులు సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఐలయ్య, ఐ.వి.సత్యనారాయణ, బి.రాజు, అక్కయ్య, పాల్గొన్నారు.

## టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలకే మా మద్దతు

*సారపాక, ప్రభాతవార్త :*



2023 సంవత్సరం బదిలీ నుండి ఎంప్లాయ్ గా మారిన 36 మంది కార్మికులు ఆదివారం ఏకగ్రీవంగా టీయూఎన్‌టీ, మిత్రపక్షాలకే తమ మద్దతు అని తెలియజేశారు. ఎన్నికల ముందు వారికి టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు మాట ఇచ్చిన ప్రకారం 13 వ వేతన ఒప్పందం లో వేకెన్సీ తో సంబంధం లేకుండా రిక్రూట్మెంట్ తీసుకువచ్చి 11 వ వేతన ఒప్పంద సమయంలో టీఎన్‌టీయూసీ రాసిన క్లాస్ ప్రకారం వారి వేతనాలు ప్రొటెక్ట్ చేసి మంచి వేతనాలతో వారి అందరినీ పర్మినెంట్ చేసిన టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ వెంటే తామంతా నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, ప్రధాన కార్యదర్శి గాదే రామకోటిరెడ్డి, మిత్రపక్షాల నాయకులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*కొత్తగూడెం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



30వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత జిల్లా అధికారులు గైర్హాజరుకాకుండా హాజరుకావాలని చెప్పారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం**

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలను ప్రోత్సహిస్తోందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సత్యసాయి స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్‌ను కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా, ఆయనతో పాటు కొత్వాల పాల్గొని వారికి పలు సూచనలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు క్యాంటీన్ లు ఏర్పాటు చేసి ప్రత్సాహిస్తున్నదని కొత్వాల అన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న సింగరేణి జీఎంలు



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం సింగరేణి జనరల్ మేనేజర్లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సింగరేణి సేఫ్టీ కార్పోరేట్ జీఎం చింతల శ్రీనివాస్ దంపతులతో పాటు ఎసేట్టుట్ జీఎం రాధాకృష్ణ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు. అదేఉ విధంగా పాల్వంచ శాస్త్రీరోడ్‌కు చెందిన భక్తులు వాకాటి శ్రీనివాసరావు, అనీత దంపతులు అమ్మవారి శాశ్వత అన్నదానం కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక ఆశీర్వచనాలు చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు.

# ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలపై ఉద్యమిద్దాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన విస్తృత సమావేశంలో వక్తల పిలుపు.**



ఖమ్మం డిసెంబర్ 29, ప్రభాత వార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాలేరు డివిజన్ విస్తృత సమావేశంలో ను న్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఏప్రిల్ నెలలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, దానికి కార్యచరణ అన్ని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. పాలేరు డివిజన్ సిపిఎం పార్టీకి బలమైన ఉద్యమ నిర్మాణం కలిగిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో రైతు,కూలీ పోరాటాలు, విద్యార్థి,యువజన, మహిళా, కార్మిక,పోరాటాలు అనేకం జరిగాయని వాటి వారసత్వాన్ని కొనసాగించేందుకు నేటి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకురాలు బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాలకు రావాలని, ఉద్యమాల్లో మహిళల పాత్ర మరింత పెరగాలని ఆమె సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ బలమైన క్యాడర్ ఉందని, గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం కూడా ఉందని, ప్రధాన ప్రతిపక్షంగా కూడా సిపిఎం పార్టీ ఉందని ఆయన గుర్తు చేశారు. మళ్లీ ఆనాటి ఉద్యమాలు తీసుకొని, మరింత ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు పని చేసి పాలేరు నియోజకవర్గం లో పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, గొడవర్తి నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శీను, మల్లెల సనమంతరావు, మండల కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, కె.వి.రెడ్డి, బెల్లం లక్ష్మి పెండ్యాల సుమతి, వేగినాటి మంగతాయారు లతో పాటుగా పెరుమల్లపల్లి మోహన్ రావు నందిగామ కృష్ణ, ప్రతాప్ నేను వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకటేశ్వర్లు, భూక్య నాగేశ్వరరావు, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, పగిడి కత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, శీలం గురుమూర్తి బిక్కసారి గంగాధర్ తో పాటుగా మరో రెండు వందల మంది పాల్గొన్నారు.

# ఐక్యతతో పరిశ్రమను కాపాడుకుందాం

**గ్రానైట్ రంగానికి చేయూతనివ్వాలి**

**గాయత్రి గ్రానైట్స్ అధినేత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



ఖమ్మం రూరల్ ప్రభాతవార్త

గ్రానైట్ పరిశ్రమలో గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్స్ ఓనర్స్ ఇలా అనేక విభాగాల్లో ఉన్నటువంటి సంఘాలు అందరూ కలిసి ఐక్యంగా ఉండి పరిశ్రమను కాపాడుకుందామని గాయత్రీ గ్రానైట్స్ సంస్థల అధినేత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం ది ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నూతన డైరీ ని, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు నునావత్ కిషన్ అధ్యక్షత వహించగా, రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తాను రాజకీయంగా ఎంపీ అయినా ,ఇతర ఏ హోదాలో ఉన్న, తాను గ్రానైట్ పరిశ్రమ వల్లే ఈ స్థాయికి వచ్చానని ఎక్కడైనా గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. గ్రానైట్ క్వారీ యజమానులు కానీ ,పరిశ్రమల యజమానులు కానీ, ఇతర లారీ ఓనర్లు ,వర్కర్ల దగ్గర నుండి ఈ పరిశ్రమతో ముడిపడి ఉన్న అందరూ కూడా గ్రానైట్ కుటుంబ సభ్యులని ఆయన పేర్కొన్నారు. గ్రానైట్ రంగం ప్రస్తుత పరిస్థితుల్లో బాగా దెబ్బతిన్నదని, ఖమ్మం జిల్లా నుంచి ఎగుమతుల శాతం 100 నుండి 50 శాతానికి పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అన్ని విభాగాలకు చెందిన సంఘాలు కలిసికట్టుగా రాజకీయాలకు ,పార్టీలకు అతీతంగా పని చేద్దామని తద్వారా పరిశ్రమను కొన్నాళ్లు కాపాడుకుంటే మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు. నష్టాల ఊబిలో గ్రానైట్ పరిశ్రమ ఉంటే దాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఖచ్చితంగా చేయూతనివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బయటి నుంచి వచ్చి పరిశ్రమలు పెడతామని చెప్పేవారికి కారు చౌకగా భూములు ,సబ్సిడీలు ,అనేక రకాల రాయితీలు ఇస్తున్నారని ,కానీ వారు ఇక్కడ పరిశ్రమ పెడతామని చెప్పి రాయితీలు పొంది ఆశించిన స్థాయిలో పరిశ్రమలు పెట్టడం గాని ఉపాధి కల్పించడం గాని చేయడం లేదన్నారు. కానీ ఖమ్మం జిల్లాలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలు ఎవరికి వారే సొంత పెట్టుబడులు ఆస్తులు కొదవబెట్టి పెట్టుబడులు పెట్టుకొని ఎకరం ,రెండు ఎకరాల్లో ఫ్యాక్టరీలు పెట్టుకొని వ్యాపారం చేస్తున్నారని, గ్రానైట్ పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని గుర్తు చేశారు. సొంతగా ఏర్పాటు చేసుకున్న కుటీర పరిశ్రమల లాంటి ఈ గ్రానైట్ పరిశ్రమల్లో ఎవరు దోపిడీ చేయడం లేదని, స్లాబ్ ప్రకారంగా పన్నులు చెల్లిస్తున్నామని , కానీ కొంతమంది పోలీసులు, మైనింగ్ అధికారులు గ్రానైట్ రంగంలో ఉన్న వారిని దొంగలను చూసినట్లు చూడడం సరైనది కాదని ఆయన అన్నారు. 290, 95 ప్రాంతంలో గ్రానైట్ క్వారీల లీజుకు ఇచ్చే విషయంలో ప్రభుత్వాలు సర్వే చేసి ఏదైనా ల్యాండ్ మార్క్ ప్రకారంగా హద్దులు పెట్టే వారిని దాని ప్రకారంగా క్వారీలు నడుపుకునే వారమని తెలిపారు. కానీ ఇటీవల కాలంలో లీజు తీసుకున్న ప్రాంతంలోనే క్వారీలు నడుపుతున్న ప్పటికీ , కొంతమంది అధికారులు క్వారీ యజమానులను ఇబ్బంది పెట్టేలాగా ఈ టి సి నోటీసులు ఇస్తున్నారని, ప్రభుత్వం ఆ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకరోజు ముందు సర్వే ప్రకారం ఫలానా క్వారీలో తవ్వకాలు సజావుగానే ఉన్నాయని చెప్పిన అధికారులే, ఆ తరువాత అదే క్వారీకి మళ్ళీ నోటీసులు ఇస్తున్నారని ఇది సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అంశాల విషయంలో తాను ఇటీవల రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లానని , వేలాదిమందికి ఉపాధి నిచ్చే గ్రానైట్ రంగం ఇబ్బందుల్లో ఉన్న తరుణంలో ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. డైరీ, క్యాలెండర్ ప్రారంభోత్సవం సందర్భంగా గొప్పగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తమ్మినేని సాగర్, సంయుక్త కార్యదర్శి రియాజ్ , ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, కోశాధికారి ఎం నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు బోర్ల కృష్ణ, షేక్ రహీం, సహాయ కార్యదర్శులు కత్రం శేషగిరి, ఐ . శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.




## భక్తి గీతాలతో పునీతమైన కళాక్షేత్రం

**నాగసాయి అద్భుత ప్రదర్శన**

**12 గంట ల నిర్విరామా గానలహరి**

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 29 ప్రభాతవార్త:



భక్తిని పరవశింప చేసిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నా య భక్తి గీతాలతో భక్తి గీతాల గాయకుడు నాగసాయి బృందం ప్రేక్షకుల్ని భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.మైన ఆదివారం ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శ్రీ అవధూతేంద్ర మణికంఠ భజన బృందం ఆధ్వర్యంలో అఖండ భజన భక్తి గీతాల గానామృత కార్యక్రమం జరిగింది. భక్తి గీతాల గాయకుడు నాగసాయి జీనియస్,వండర్,తెలుగు బుక్స్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధన కోసం 12 గంటల నిర్విరామ సుదీర్ఘ గాన లహరిని చేపట్టారు. లక్ష్య సాధన కోసం నాగసాయి పూర్తి స్థాయి కసరత్తు చేసి భారీ ఏర్పాట్లతో రంగంలోకి దిగి పండితులు పామరులను సంబ్రమాశ్చర్యాలకు గురిచేశారు.భజన గీతాలాపనలో విశేష అనుభవం ఈయనకు ఈ కార్యక్రమం విజయంలో కలిసివచ్చింది. ట్రాక్ పాటలకు అలవాటు పడిన ప్రేక్షకులకు నాగసాయి లైవ్ అర్కెస్ట్రా మాధుర్యాన్ని పంచడంతో పాటు సరికొత్త అనుభవాన్ని అందించింది. కమేడియన్ మొగిలి గుణకర్ సహకారం అందించగా స్వరసుధ ఉపాధ్యక్షుడు వీవీ రెడ్డి పర్యవేక్షణలో గాయకుడు పేరం నవీన్ కార్యక్రమాన్ని నడిపించారు. స్వరమధురిమ అధ్యక్షుడు ఇసనపల్లి నగేష్ ప్రచార బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో గాయకులు ఇజ్రాయెల్, ఆకుల గణపతిరాజు, ఎల్లయ్య,భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**అఖిల భారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువక్తల డిమాండ్**

ఖమ్మం డిసెంబర్ 29, ప్రభాత వార్త:



ఖమ్మం జిల్లా యాదవులకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలని, గొర్రెల పెంపకం దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని,ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోదిగ వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మం లో అఖిలభారత యాదవ మహాసభ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు ప్రసంగిస్తూ బీసీలలో అధిక జనాభా కలిగి, రాజకీయ చైతన్యం కలిగి ఉన్న యాదవులకు రాష్ట్రస్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం లేకపో వడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. రాష్ట్రస్థాయిలో నామినే టెడ్ పదవులు కల్పించాలని, జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత కల్పిం చాలని, మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయా లని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొర్రెల సంఘాలకు జార్వీ చేసిన జీవోలను అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధా న్యత కల్పించాలని డిమాండ్ చేశారు. దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, గూదే భద్రయ్య, చేతుల నాగేశ్వరరావు బొల్లి కొమరయ్య కోటయ్య, బండారి ప్రభాకర్,పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, లింగరాజు, రాగం మల్లేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.




## క్షయవ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బి.శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*



ప్రతిఒక్కరు క్షయవ్యాధిపై అవగాహన పెంచుకొని దాన్ని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బి.శివకుమార్ అన్నారు. ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. దేశంలో క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో వందరోజుల ముమ్మరకృషి కార్యక్రమం నిక్షయ్‌సివిర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వైద్యసిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికచేసిన క్షయవ్యాధి తీవ్రంగా ఉన్న 347జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో 9జిల్లాలు ఉన్నాయని అందులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఒకటని అన్నారు. ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై చర్చించుకని అవగాహన పెంచుకుని దానిని పూర్తిగా నిర్మిలించడంలో సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో క్షయవ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తునికి వ్యాధి దగ్గేవరకు నిరంతరం సూచనలు సలహాలు ఇవ్వడం తోపాటు పోషకాహారం నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ.1000 వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*



మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్ గార్డెన్స్‌ల ఆదివారం నిర్వహించిన సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి-సుధారాణిల మనవడు ధృతిక్ ఆర్జవ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, గాండ్ల సురేష్, పాతూరి వెంకన్న, యూటి రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో నేటి నుంచి కాంట్రాక్టు కార్మికుల సమ్మె

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*

భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్)లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు సోమవారం నుంచి సమ్మె నిర్వహించనున్నట్లు తమకు వేతనాలు అందేవరకు నిరవధికంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆదివారం తెలిపారు. 4 నెలలుగా వేతనాలు అందక కాంట్రాక్టు కార్మికులు, బిల్లులు అందక కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సెప్టెంబరు నుంచి డిసెంబర్ వరకు నాలుగు నెలలపాటు వేతనాలు కార్మికులకు ఇవ్వలేకపోతున్నామని వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని జన్కో అధికారులను కాంట్రాక్టర్లు కోరారు. తమకు వేతనాలు ఇచ్చేవరకు పనుల మానేసి నిరసన ఆందోళనలు నిర్వహించనున్నట్లు కాంట్రాక్టు కార్మికులు తెలిపారు.



## ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ బదిలీ

*మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 29 :*



మణుగూరు లోని అశోక్ నగర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ను పలు వివాదాల దృష్ట్యా ఉన్నతాధికారులు భద్రాచలం కు బదిలీ చేశారు..వార్డెన్ శ్రీనివాస్ వసతి గృహంలో విద్యార్థులకు అందుబాటులో ఉండకపోవడం, బయటి వ్యక్తులను అక్కడ ఉంచడం, నిత్యం వసతి గృహంలో సిబ్బందితో గొడవలు పెట్టుకున్న సంఘటనలు అనేకం జరిగాయి.. ఈ క్రమంలో వసతి గృహ వివాదాలపై జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వార్డెన్ ను భద్రాచలం కు బదిలీ చేశారు..ఈ నేపథ్యంలో బదిలీ ఉత్తర్వులను తీసుకోవడానికి వార్డెన్ నిరాకరించడంతో ఆదివారం ఉదయం ఏ ఎస్ డబ్ల్యు వో ఆదేశాల మేరకు ఎస్సీ కార్యాలయంలో పని చేసే దినేష్ అనే వ్యక్తి మణుగూరు లోని వసతి గృహానికి వచ్చి బదిలీ ఉత్తర్వులను వార్డెన్ గదికి అంటించి వెళ్ళాడు..ఈ విషయం పై ఏ ఎస్ డబ్ల్యు వో హనుమంతరావు ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ... పలు వివాదాల కారణంగా వార్డెన్ శ్రీనివాస్ ని బదిలీ చేసిన మాట వాస్తవమేనని, అతని స్థానంలో మరొకరిని ఇంచార్జి గా నియమించడం జరిగిందని తెలిపారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన మైనార్టీ స్కూల్ విద్యార్థిని

*నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

సీఎం కప్ రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు నర్సంపేటలోని మైనార్టీ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న కొత్తకొండ అంజలి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న హన్మకొండలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో ఐదు రౌండ్లలో నాలుగు రౌండ్లు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈ నెల 30, 31 వ తేదిలలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్ అభినందించారు.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతుల నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటి ఎన్నిక

*నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

లక్ష డప్పులు, వెయ్యిగొంతుల నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటిని వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బరిగెల బాబు, జూపాక శివ ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధులు బొమ్మెర రవి, మెట్‌పల్లి కొమురయ్య సమక్షంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల సునీల్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ పాల్గొని మాట్లాడుతూ మన్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి మూడో తేదిన జరిగేటువంటి లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకొని హైదరాబాద్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా మాదిగ జాతిని ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిన మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాకారులంతా కూడా అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా మాదిగ జాతిని ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాకారులంతా కూడా అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

**నూతన కమిటి....**

నర్సంపేట నియోజకవర్గ నూతన అధ్యక్షులుగా అబ్బదాసి యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా బరిగెల రవీందర్, కోఆర్డినేటర్‌గా మాంకాల సాంబరాజు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జిగా గోవిందు రాజేందర్, అధికార ప్రతినిధిగా గాదెపాక బాబు, ముఖ్య సలహాదారులుగా కన్నం వెంకన్న, కల్లెపల్లి ప్రణయ్‌మాదిగ, తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా మేకల రాజు, నల్లబెల్లి మేఘం మాదాసి బాబు, దార శంకర్, మంద సందీప్, యాకాంబ్రం, బిక్షపతి, ఇనుగాల రఘువరన్, సహాయ కార్యదర్శులుగా శ్రీశైలం, మునిగే యాకుబ్, పరికి లక్ష్మణ్, పులిగిల్ల నరేష్, చిన్నపెల్లి లక్ష్మణ్, దిలీప్, ల్యాదల్ల హరీష్, తాళ్ల యాకయ్య, కమిటీ సభ్యులుగా అలువాల మహేందర్, మాదాసి కుమార్, విజయ్, జీడీ ప్రకాష్, సారంగం, నవీన్, గ్యార సందీప్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ పార్టీ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా కట్ల రాజశేఖర్, కొమురన్న, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో నవోదయ జిల్లా స్థాయి టాలెంట్ సెర్చ్ పరిక్ష

*నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త*




విద్యార్థినీ విద్యార్థుల్లో మనోవికాసం కలగడానికి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండేందుకై ఈ పరీక్ష నిర్వహించామని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నోస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి నవోదయ టాలెంట్ సర్చ్ ప్రోగ్రాంలో భాగంగా పరీక్ష నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలల నుండి తల్లిదండ్రుల సహాయంతో, ఉపాధ్యాయుల సహాయంతో 239 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. భోజన విరామం పూర్తి కాగానే ఫలితాలను వెల్లడించారు. వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన బానోతు సాత్విక్ అనే విద్యార్థికి మొదటి బహుమతిగా 3వేల రూపాయల నగదుతో పాటు మెమెంటోను అందజేశారు. అదేవిధంగా ఎం.అభిరాంరెడ్డి, భరత్‌చంద్ర విద్యార్థులకు రెండవ బహుమతిగా 2వేల రూపాయల నగదు, మెమెంటోను, సుంకరబోయిన అక్షిత అనే విద్యార్థికి మూడో బహుమతిగా వెయ్యి రూపాయల నగదు, మెమెంటోను అందజేశారు. ఇవే కాకుండా ప్రతిభ కనబర్చిన మరో పది మంది విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

**కేసు నమోదు.**

*ప్రభాత వార్త పినపాక డిసెంబర్ 29*

కోడి పందాల స్థావరంపై దాడి చేసి,వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇ బయ్యారం ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తోగూడెం అటవీ ప్రాంతంలో కోడి పందాల స్థావరాలపై డిఎస్పి రవీందర్ రెడ్డి,సీఐ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎస్ఐ రాజకుమార్ దాడులు నిర్వహించారు. దాడుల్లో కోడిపందాలు నిర్వహిస్తున్న పదిమంది వ్యక్తులను అదుపులోకి తీసుకోని,వారి వద్ద నుండి 1,500 రూపాయల నగదు,9 బైకులు,కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ వెల్లడించారు.ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ పేకాట, కోడి పందాలు ఎక్కడ ఆడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడ పేకాట,కోడి పందాలు ఆడిన పోలీసులకు సమాచారం అందిస్తే వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.పేకాట, కోడిపందాలు ఆడకుండా గ్రామస్తులు,మహిళలు పోలీసులకు సహకరించాలని కోరారు.పందాలు ఆడుతున్న విషయాన్ని పోలీసులకు తెలియజేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. కార్యక్రమంలో టిఎస్పిఎస్సి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి

*చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పప్పు స్పందన ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. ఇటీవలే వరంగల్‌లోని ఓసిటి చింతల్‌గ్రౌండ్‌లో జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు జరిగాయన్నారు. ఇందులో పాల్గొన్న పాఠశాల విద్యార్థిని స్పందన అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ పోటీలు ఈ నెల 30, 31, జనవరి 1, 2వ తేదిల్లో జరుగుతాయన్నారు. రాష్ట్ర స్థాయిలో సైతం విద్యార్థిని ప్రతిభ చాటాలని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. కాగా విద్యార్థినితో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, దయ్‌దకుమార్, మాధవి తదితరులు అభినందించారు.

# ఆయుర్వేదంతోనే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం..

## కల్తీ వస్తువులపై అవగాహన కల్పించిన ఐ ఎం సి ప్రతినిధులు..

ఇల్లందు, డిసెంబర్ 29, ప్రభాతవార్త: మారుతున్న జీవనశైలి, కల్తీ వస్తువుల వినియోగం వలన అన్ని వర్గాల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, వాటికి ఆయుర్వేద ఉత్పత్తుల ద్వారానే పరిష్కారమని ఐ ఎం సి ప్రతినిధులు చల్లోజి శ్రీనివాస్, కటకం నరేష్ తెలిపారు. ఆదివారం స్థానిక జై కే కాలనీలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్, 24 ఏరియాలోని సింగరేణి గ్రౌండ్, మండలంలోని కొమరారం గ్రామంలో ఆయుర్వేదం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి అవసరాల కోసం మార్కెట్లో ప్రజలు కొనుగోలు చేస్తున్న వస్తువుల వినియోగం వలన తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మనం తింటున్న ప్రతిదీ కూడా కల్తీ వస్తువులు కావడంతోపాటు కెమికల్స్ కలిగిన వాటిని వాడుతుండటమే దీనికి ప్రధాన కారణమన్నారు. టూత్ పేస్ట్ దగ్గర నుండి మనం వాడుతున్న సబ్బులు, అగర్బత్తి, షాంపులు, ఉప్పు, చక్కెర, బియ్యం, కూరగాయలు అన్నీ కూడా కల్తీమయం కావడం నిత్యం మనం చూస్తున్నదే. అయినప్పటికీ ఎవరు కూడా ఆరోగ్యంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు.



సంపాదించిందంతా వేలాది రూపాయలు ఆస్పత్రులకే ఖర్చు చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా షుగర్, బిపి, థైరాయిడ్, ఫైల్స్, సోరియాసిస్, గ్యాస్ ట్రబుల్, గుండె, లివర్, కిడ్నీ, మోకాళ్ళ నొప్పులు తదితర జబ్బులతో నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటన్నిటికీ పరిష్కార మార్గంగా 100 ఆయుర్వేదంతో చికిత్సలకు చిరునామాగా ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ (ఐ ఎం సి) కంపెనీ ఉన్నదన్నారు. ఈ కంపెనీలో దాదాపు150 రకాల జబ్బులకు శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఇంట్లో వాడుతున్న నిత్యవసర సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. దీంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు, పశువులు, పిల్లలకు అవసరమైన మందులు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఇంట్లో వాడుతున్న కల్తీ వస్తువుల వలన కలుగుతున్న అనర్థాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంసీ ప్రతినిధులు నాగరాజు, జయంతు, మధు, రాజేష్, రవి, డానియల్, రాజశేఖర్, ప్రసాద్, మాటేటి మధు, చాంద్, కృష్ణ, కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు సన్మానం



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త : సెక్యూరిటీ డిపార్టుమెంటు నందు విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న బి.రాందాస్, కే.సుందర్, జి.వెంకటేశ్వర్లు సెక్యూరిటీ గార్డ్స్ ను జి.యం. కృష్ణయ్య మరియు సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. తదుపరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థలో సెక్యూరిటీ డిపార్టుమెంటు లో పని చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని అంకిత భావంతో పనిచేసి అందరిమన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, ఆఫీస్ సూపరిటెంట్ రామకృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, యం.డి.అన్వర్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్29,ప్రభాతవార్త: సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం టిపిటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 24రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించకపోగా వారి స్థానంలో తాత్కాలికంగా



సర్దుబాటు చేయాలని చూస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల సమస్య పరిష్కారం కాకపోగా పాఠశాల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎస్ఎస్ఏ, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కౌన్సిల్ మంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, నాయకులు విష్ణువర్ధన్, రాజు, విద్యాసాగర్, యాకయ్య, గోవర్ధన్, శ్రీనివాస్, కార్తీక్, రఫిక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లందు ఏరియా ఉద్యోగులకు బి.టైప్ క్వార్టర్స్ కౌన్సిలింగ్



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త : ఇల్లందు ఏరియా జియం కృష్ణయ్య ఆదేశానుసారం ఆదివారం యస్ ఓ టు జి యం కార్యాలయం నందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించబడినది. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్ బి. టైప్ క్వార్టర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడమైనది. ఈ సందర్భముగా ఎస్వోటు జియం బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటీ వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్నమరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అమలుకాని పంగిడిపల్లి రైతులు ఒంటి కాలుపై నిరసన

కమలాపూర్, ప్రభాత వార్త: హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన రైతులు రుణమాఫీ పథకం అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కూడా తమకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, ఇప్పుడు కూడా 2 లక్షల రుణమాఫీ కాలేదని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ఈ రాష్ట్రంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు మీడియాతో మాట్లాడుతూ... రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామని, అయితే వారు 2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులు రెండు లక్షల పైన ఉన్న రుణాన్ని చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని అధికారులు వారికి తెలియజేశారు. ఉన్న అప్పులు తీర్చేందుకు అధిక వడ్డీలకు రుణాలు తీసుకున్నామని, కానీ ఇంత వరకు రుణమాఫీ అమలు కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఆర్థిక సాయం అందించే రైతుబంధు పథకాన్ని కూడా అమలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని, దీంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రుణ విముక్తి, తమ జీవనోపాధికి ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పద్మశాలీల ఐక్యతను చాటుదాం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: సమాజంలో నిరుపేదలైన పద్మశాలీల ఐక్యతను సమాజానికి చాటుదామని పలువురు పద్మశాలి కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం ఇందిరానగర్ - శాలపల్లి గ్రామంలో పద్మశాలి విగ్రహ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా చేనేత కార్మికుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని, వివిధ గ్రామాల్లో చేనేత కార్మికుల విగ్రహాలను ప్రతిష్టించుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. చేనేత కార్మికుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల శాలపల్లి గ్రామస్తులను అభినందించారు. వీరి స్ఫూర్తితో పలు ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్, టిఆర్ఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, హుజురాబాద్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, నాయకులు ఆడెపు సమ్మయ్య, కొక్కుల సమ్మయ్య, గుండేటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా సాయి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: తెలంగాణ చేనేత ఐక్య వేదిక పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హుజురాబాద్ కు చెందిన కుడికాల సాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల ప్రయోజనాల కోసం కృషి చేస్తానని, వారి అభ్యున్నతి కోసం పాటుపడుతూ సేవలు అందిస్తున్నానని అన్నారు.

## గురువుకు నివాళ్ళర్పించినా ఎంపి రవిచంద్ర

*ఇనుగుర్తి,డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఇనుగుర్తి వాస్తవ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు చింతాపట్టణ గోమరం శ్రీనివాసచార్యులు ఆదివారం తెల్లవారు ఝామున మృతి చెందారు. ఈ విషాదవార్త తెలిసిన వెంటనే శిష్యుడు, ప్రస్తుతం ఎంపి వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్‌తో కలిసి హనుమకొండలోని కెఎల్ఎన్‌రెడ్డి కాలనీ గణేష్ రెసిడెన్సిలోని మృతుడైన గురువు నివాసానికి చేరుకుని గురువు శ్రీనివాసాచార్యులు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, గురువు సతీమణి పద్మావతి, కుమారులు రవిబాబు, హరిబాబు, కుమార్తెలు శశికళ, విజయలక్ష్మి, వైజయంతిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగ ఎంపి వెంట పరామర్శించిన వారిలో ఇనుగుర్తి వాస్తవ్యులు వేం రామచంద్రరెడ్డి, వెంకట్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఓం ప్రకాష్ తదితర ప్రముఖులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ఇనుగుర్తి,డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1980..81బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను మండల కేంద్రంలో నిర్వహించుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరూ 43మంది విద్యార్థుల వారు విద్యార్థి దశలోని మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం వేదికపై గురువులనను సన్మానించారు. సమావేశంలో బాగంగా పూర్వ విద్యార్థులు మృతులైన తన బాల్య మిత్రులను, మృతులైన చదువు చెప్పిన గురువులను స్మరించుకుని సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళర్పించారు. పూర్వ విద్యార్థులు కన్నా వెంకటనారాయణ, వద్దిరాజు దేవేందర్, బైరు బాలయ్య, గుజ్జునూరి బాబురావు, బైరు నర్సయ్య, పోలోజు వ్యాకరణచారీ, బత్తెం సోమయ్య, తాళ్ళపల్లి వెంకన్న పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నగూడూరు విద్యార్థి

*చిన్నగూడూరు,డిసెంబర్29,ప్రభాతవార్త:*

సిఎం కప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 19, 20, 21తేదీల్లో మహబూబాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి క్రీడల్లో ఖోఖో పురుషుల విభాగంలో చిన్నగూడూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పులి చందు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జక్కి నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. విద్యార్థి ఈ నెల 30, 31, జనవరి 1, 2తేదీల్లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రవికుమార్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.



## మైత్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరం ఏర్పాటు

*మహబూబాబాద్,డిసెంబర్29,ప్రభాతవార్త:*



పట్టణంలోని మైత్రి మాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలోని ఈదుల పూసపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత ఆరోగ్య వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలునాయక్, డాక్టర్ ఫైసల్‌లు 300మంది ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, అస్తమా తదితర పరీక్షలు నిర్వహించి నెలరోజులకు సరిపడా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ బాలునాయక్ మాట్లాడుతూ మైత్రి హాస్పిటల్‌లో అధునాతన సౌకర్యాలతో కార్పోరేట్ హాస్పిటల్‌కు దీటుగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మా హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ఈదులపూసపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## 55వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా పుష్ప

*కురవి,డిసెంబర్29,ప్రభాతవార్త:*



బిజెపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మండలకేంద్రంలోని 55వ పోలింగ్ బూత్ అధ్యక్షురాలిగా బోడ పుష్పను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆదివారం బిజెపి సంస్థాగత మండల ఎన్నికల అధికారి చీకటి మహేష్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను గాలికి వదిలేసిందన్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొణతం పెంటయ్య, లావుడ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలో జిల్లా కవులకు సన్మానం



*మహబూబాబాద్,డిసెంబర్29,ప్రభాతవార్త:*

ప్రపంచ 6వ తెలుగు మహాసభలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరుగుతుండగా అందులో మహబూబాబాద్ జిల్లాకు చెందిన పలువురు కవులు కవితాగానం చేయడంతో వారిని అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌లు ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రపు సత్యనారాయణ, డి.వెంకటరెడ్డి, అక్షర, రాము, ఉన్నారు.

## కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఇటీవల హన్మకొండలో జరిగిన కియో జపాన్ షోటోకాన్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన కరాటే విద్యార్థులు బహుమతులు సాధించినట్లు గ్లోబల్ షోటోకాన్ కరాటే డు ఇండియా జిల్లా అధ్యక్షులు, కరాటే మాస్టర్ ఎస్కె జలీల్ తెలిపారు. ఈ పోటీలలో వివిధ విభాగాల్లో బహుమతులు సాధించిన వారిలో ఎస్కె సాదుల్లా బాబా కటాస్ లో గోల్డ్ మెడల్, జున్ను కావ్య, ఎండి. హుమేరా, తస్లీమ్, జి. నక్షత్ర, సిహెచ్. సాయి చరణ్ సిల్వర్ మెడల్, సిహెచ్. ఆదిత్య వర్ధన్లు సాధించారని ఆయన తెలిపారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## నాచారంలో కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దహనం



*దమ్మపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నాచారం గ్రామంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాజ్యసభలో భారత రాజ్యాంగ రూపకర్త, ప్రపంచ మేధావి, మహానుభావుడు అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. వెంటనే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ నాయకులు ఎంద్రాతి అప్పారావు, పిల్లి నాయుడు, చీకటి శ్రీనివాసరావు, వేపకుంట్ల వెంకమ్మ, ఆబోతు చెన్నకేశవులు, కొండారు ఎల్లమంద, మోరంపూడి రామ్మోహన్‌రావు, కోమటి వెంకటేశ్వరావు, బేతిని కుటుంబరావు, ఎల్లిన మురళీకృష్ణ, ఎర్రగొర్ల రాధాకృష్ణ, గుంజి వెంకటేశ్వరావు, రాజులపాటి బాబు, వల్లెపు బాలకృష్ణ, మోరంపూడి సూర్యనారాయణ, రాంబాబు, నాగేంద్రబాబు, జగన్ పాల్గొన్నారు.

## గ్రామస్థులకు బోరు మంజూరి చేసిన అధికారులు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వడ్డిరంగాపురం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో సదరు సమస్యపై జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓలకు ఆదివాసీ సేన ఆధ్వర్యంలో



వినతులు చేసుకున్నారు. ఈ తరుణంలో అధికారులు పాఠశాలకు బోర్ మంజూరి చేయగా ఆదివారం సంబంధిత అధికారులు గ్రామానికి వచ్చి బోర్ ఏర్పాటుకు పనులు చేపట్టారు. దీంతో గ్రామస్థులతో కలిసి ఆదివాసీ సేన నాయకులు ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈక్రమంలో ఆదివాసీ నాయకులు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా లేకుండా నేరుగా ప్రభుత్వ అధికారుల దగ్గర సమస్యతో వెళితే సమస్యను గురి_ంచి మంచినీటి బోరు మంజూరి చేయించడం అనేది చాలా గర్వకారణమని, అలాంటి అధికారులకు ఆదివాసీ సమాజం అండగా ఉంటుందని అభినందతనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మడివి ముణేశ్వరరావు, మడివి వెంకయ్య, నాగేశ్వరావు, కోర్స రామారావు, సోడెం కన్నయ్య, వర్స లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలు దాటి వచ్చిన కూరగాయల దుకాణాలు

### దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు రహదారులపై ఏర్పాటుచేసిన నేమ్ బోర్డులు పట్టించుకోని పంచాయతీ చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ, స్టేషన్ రహదారిలో ట్రాఫిక్ జామ్





*కారేపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త*

కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో స్థానిక సినిమా హాల్ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు గల వివిధ వ్యాపారాలు కొనసాగించే వ్యక్తులు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారి మార్గంలో కూరగాయల దుకాణాలు చిరు వ్యాపారులు రహదారి మార్గంపైనేవిక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది రహదారులపై ఆక్రమణలను తొలగించాల్సిన పంచాయితీ సిబ్బంది నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉదాసీనత గా వ్యవహరించడంతోని ఈ సమస్య ఉత్పన్నమవుతుందని స్పష్టమవుతుంది మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయతీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్లే ప్రయాణికులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది ఇకపోతే రహదారి మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతో విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతోపాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుఖమమైంది అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద కూరగాయల దుకాణం ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు డ్రైనేజ్ దాటి ఏర్పాటు చేశారు దీంతో మరొకసారి రహదారి మార్గంపై ప్రయాణం కష్టతరంగా మారింది . ఇకపోతే ప్రధాన రహదారి మార్గాలకు ఇరువైపులా గల డ్రైనేజీలు పూర్తిగా పూడిక చేరుకోవడంతోపాటు మురికి నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో పగటి సమయాల్లోనే దోమలు విపరీతంగా ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతుంది కనీసం గ్రామపంచాయతీ డ్రైనేజీలను శుభ్రం చేయాలన్న ఆలోచన రాకపోవడం విచారకరం. ఈ పరిస్థితి ఇలా ఉంటే రహదారులు భవనాల శాఖ సిబ్బంది గానీ పర్యవేక్షించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడమే ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని విమర్శలు వస్తున్నాయి మొక్కుబడిగా సంబంధితకనీసం జరిమానాలు వేయటం కూడా గ్రామపంచాయతీ విస్మరించిందంటే అర్థం చేసుకోవాలి ఇప్పటికైనా మండల అధికారులు గ్రామపంచాయతీ జోక్యం చేసుకొని డ్రైనేజీల ఆక్రమణను స్టేషన్ బజారు రహదారి మార్గంలో వాహనాల రాకపోకులకు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రక్తదానం ప్రాణదానంతో సమానం



*వైరా, డిసెంబర్29,ప్రభాతవార్త:*

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల నందు రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. శీతాకాలం సీజన్‌లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా ఇబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్తదానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతిఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, రవికుమార్, తిరరుపతయ్య, మాదినేని నాగరాణి, జివి. రోహన్, రఘు, గుడిమెట్ల రాకేష్, బాలరాజు, ప్రశాంత్, మోదుగు నాగరాణి, సురేష్, వాసు, అయ్యప్ప, అభినయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు పాపకొల్లు రహదారి మార్గం పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు



*కారేపల్లి, డిసెంబర్ 29( ప్రభాత వార్త) :*

మండల పరిధిలోని చీమలపాడు నుండి జూలూరుపాడు మండలంలోని పాపకొల్లుకు వెళ్లే రహదారి మార్గాన్ని ఆదివారం స్థానిక నాయకుడు మాలోత్ భావ్ సింగ్, సహకార పరపతి సంఘం డైరెక్టర్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో భాగమైన జూలూరుపాడు మండలం వెళ్లాలంటే చీమలపాడు గ్రామ ప్రజలకు 40 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రతిపాదిత మార్గాన్ని పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో చీమలపాడు నుండి పాపకొల్లు వెళ్లేందుకు అటవీ మార్గం గుండా ఉన్న రహదారిని పరిశీలించి, ఎమ్మెల్యేకు వీడియో కాల్ ద్వారా సమాచారాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. ఈ మార్గ నిర్మాణం చేపడితే 40 కిలోమీటర్లు ఉన్న చీమలపాడు పాపకొల్లు మధ్య దూరం కేవలం 12 కిలోమీటర్లు మాత్రం పరిమితం అవుతుందన్నారు. మండల ప్రజల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని ఈ మార్గాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర వాసు, అజ్మీరా ఈర్యా, కళ్యాణ్, నాగులు, రమేష్, చంద్రగిరి నాగన్న, మూడు సూర్య, బాసు, బాలాజీ, ధారావత్ సురేష్, బానోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వితరణ..

*కారేపల్లి డిసెంబర్29 ప్రభాత వార్త:*

కారేపల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవాలయానికి ఖమ్మం పట్టణానికి చెందిన నూతలపాటి నాగేశ్వరరావు 5016 రూపాయల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. శనివారం ప్రముఖ పురోహితులు తిరుమల చార్యుల సమక్షంలో ఈ నగదు అందజేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటా చారి, రామాచారి, గుండోజు కృష్ణయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండాలి



*కారేపల్లి డిసెంబర్ 29: ప్రభాతవార్త*

కుల అభివృద్ధితో పాటు రాబోయే భవిష్యత్ తరాలకు అన్ని విధాలుగా అండగా ఉండడం కోసం మున్నూరుకాపులంతా కలిసికట్టుగా ఉండాలలి అడహక్ కమిటీ సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గమిడి నరసింహారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల నివాసంలో ఆదివారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరే మున్నూరు కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. మరి కొద్ది రోజులలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్, కమిటీ సభ్యులు పొట్లకాయల రమేష్, తేళ్ల శ్రీనివాసరావు, కప్పెర రంగారావు, పగడాల నాగేశ్వరరావు, వరహారావు, కె. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతోనే భూసార పరిరక్షణ

### ప్రజలకు ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను అందించవచ్చు
### అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్యాంసుందర్

*కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

సేంద్రియ ఎరువుల వాడకంతో భూసార పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను అందించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (హైదరాబాద్) శ్యాంసుందర్ అన్నారు. మారుతి అగ్రోటెక్ అండ్ ఫెర్టిలైజర్స్ అన్నదాత కంపెనీ 8వ, వార్షికోత్సవం కామేపల్లి మండలం పండితాపురంఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు భూమిని, భూసారాన్ని కాపాడుకోవాలని అందుకు సేంద్రియ ఎరువుల వినియోగంతోనే సాధ్యమవుతుందన్నారు. కంపెనీ చైర్మన్ ఎ. సత్యనారాయణ మాట్లాడుతూ... రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడిని సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. రైతుల అభ్యున్నతే ప్రథమ కర్తవ్యంగా భావించి వ్యవసాయ రంగంలో నిపుణులైన శాస్త్రవేత్తలతో సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నామని తెలిపారు.

అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్‌లు, డైరీలను ఆవిష్కరించారు. పలువురు రైతులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎం తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏబీఎం రాంబాబు, గ్రూప్ లీడర్లు నాగబాబు, వీరభద్రం, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదిమందితో డివిజన్ కార్యదర్శి వర్గం ఎన్నిక

*వైరా, డిసెంబర్29,ప్రభాతవార్త:*



సిపిఐ(ఎం) పార్టీ వైరా డివిజన్ కమిటీ సమావేశం వైరా బోడేపూడి భవనంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి వర్గం 9మందితో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. డివిజన్ కార్యదర్శి వర్గంలో భూక్యా వీరభనరదం, సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి ఎన్నికైనట్లు డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు బొంతు రాంబాబు, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భవిష్యత్తు ప్రజా సమస్యలపై అనేక పోరాటాలకు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించినట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్తు పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. డివిజన్ మహాసభ నిర్వహించిన సింగరాయపాలెం గ్రామశాఖకు డివిజన్ కమిటీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మూర్తిత్రయం ఆశయ సాధనకు కృషి చేయాలి

**స్వామి వినిచలానంద మహారాజ్**

**. ముగిసిన తెలుగు రాష్ట్రాల ప్రచార పరిషత్ మహా సభలు**

*సత్తుపల్లి డిసెంబర్ 29 ప్రభాతవా ర్త*

వేదాలు ,ఉపనిషత్తులు, పురాణాల విలువలను మూర్తి త్రయం, సహనం, పవిత్రత ,త్యాగం , వినయ శీలత కలిగి నశ్రీరామకృష్ణ , శారదా మాత, వివేకానంద( మూర్తి త్రయం) బోధనలు నేటి భక్తులకు స్ఫూర్తిదాయకం కావాలని విజయవాడ రామకృష్ణ మిషన్ నిర్వాహకులు స్వామి వినిత్ చలానంద మహారాజ్ అన్నారు. రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా జరిగిన 6వ భక్త సమ్మేళనం ఆదివారం తో ముగిసాయి. తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలకు చెందిన రామకృష్ణ మిషన్ స్వామీజీలు, మాతాజీలు, రామకృష్ణ వివేకానంద సేవా సమితి బాధ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి 15 మంది రామకృష్ణ మఠం స్వామీజీలు, మాతాజీల ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్క ృతిక ప్రదర్శనలు భక్తులను ఆలోచింపజేశారు. చివరి రోజు వినిచలానంద మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మూర్తి త్రయం ఆశయ సాధన కృషి చేయాలని కోరారు. సమాజ సేవ చేయాలి: భక్తులు సేవాతత్వం అలవర్చుకోవాలని, తమతో పాటు సమాజ సేవను సంఘటితంగా చేయాలని రామకృష్ణ మఠం హైదరాబాద్ నిర్వాహకులు యోగిశానంద మహారాజ్ పిలుపునిచ్చారు. శ్రీరామకృష్ణ , ఇక వివేకా నందులవారు క్రిస్టియన్, ముస్లిం మతాలను కూడా సాధన చేసి అనేక ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకోవడం జరిగింది అన్నారు. ఆధ్యాత్మిక





సంపదను , అనుభూతులను ప్రజలకు పంచి పెట్టాలని రామకృష్ణ వివేకానంద సేవా సమితి నిర్వాహకులకు సూచించారు. మాతృత్వం నిస్వార్ధానికి మారుపేరు. గుంటూరు శారద మఠం నిర్వాహకరాలు త్యాగనిస్ట ప్రాణ మాతాజీ మాతృత్వం నిస్వార్ధానికి మారుపేరు అని పేర్కొన్నారు. స్త్రీలను గౌరవించిన దేశం ఉన్నత స్థాయికి చేరుతుందన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరణలో చూపిన ఘనత స్త్రీలదే అని వివరించారు."నేనే సీతను" అనే అంశంపై ఆమె ప్రసంగించారు. బాధలను సహిస్తూ ,అనుక్షణం క్షమిస్తూ పవిత్రతకు ప్రతి రూపంగా నిలిచిన సీతాదేవి భారతీయ స్త్రీలకు స్ఫూర్తిదాయకమన్నారు. యుగపురుషుని ఆశయ సాధనకు కృషి చేయఅన్నారు భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి నస్వామి వివేకానంద ఆశయ సాధన యువతతోనే సాధ్యమని హైదరాబాద్ మఠం నిర్వాహకులు స్వామి పూజ నంద మహారాజ్ అన్నారు." శ్రీ రామకృష్ణ వివేకానంద బోధనలు నేటి సమాజాన్ని ఆవశ్యకత" అనే అంశంపై ఆయన మాట్లాడారు. యువత సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, సేవా భావం, వినయ విధేయతలు అలవర్చుకోవాలని సూచించారు. హ్యూమన్ ఎక్సలెన్సీ భవనం ప్రారంభం: సత్తుపల్లి పట్టణ శివారులో స్వామి వివేకానంద ప్రాంగణంలో 30 లక్షలతో నిర్మించిన హ్యూమన్ ఎక్సెన్సీ భవనాన్ని తెలుగు రాష్ట్రాలకు చెందిన రామకృష్ణ మిషన్ స్వామీజీలతో ప్రారంభించారు. అలరించిన సాంస్క ృతిక కార్యక్రమాలు... ఈ సందర్భంగా రామకృష్ణ మఠం భక్తులు, కళాకారులచే సాంస్క ృతిక కార్యక్రమాలు జరిగాయి. వివేకానంద విజయం బుర్రకథ ప్రదర్శన, భజనలు , సంగీత విభావరి, స్వామీజీల వేద పటణం , లఘు నాటికలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీలు , భక్తులు, రామకృష్ణ మఠం నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వామి బోధమయానంద .అధ్యక్షులు, రామకృష్ణ మఠం, హైదరాబాద్. స్వామి కంటానంద, రామకృష్ణ మిషన్, (విజయవాడ) ,స్వామి సుకృతానంద మహారాజ్ .రామకృష్ణ మిషన్, (తిరుపతి), స్వామి ఎగిశానంద్ మహారాజ్. రామకృష్ణ మఠం ,(హైదరాబాద్), స్వామి సేవానంద్ మహారాజ్ ,రామకృష్ణ మిషన్,( రాజమండ్రి), స్వామి పూజ నంద జీ మహారాజ్,( హైదరాబాద్), స్వామి సన్నివాసానంద మహారాజ్, రామకృష్ణ మిషన్, (కడప), సత్య ప్రసాద్, సత్య చైతన్య, ప్రసాద్ తదితరు లు ప్రసంగించారు. సత్తుపల్లి పట్నంలోని స్వచ్ఛంద సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, యాజమాన్యాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రేపటిలోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయ్యేనా...?

*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

"వెంకి పెళ్ళి సుబ్బు చావు" చందంగా తయారైంది పంచాయితీ రాజ్ అధికారుల పరిస్థితి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులు చేసుకోగా గత పదిహేను రోజుల నుండి పంచాయితీ రాజ్ అధికారులు సర్వేను చేపట్టగా కొంత మంది గ్రామాల్లో లేకపోవడం దానికి తోడ సర్వర్ జాప్యంతో జిల్లా అధికారులు ఆశించినంత





స్థాయిలో సర్వే జరగటం లేదు. సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి అధికారులు సెలవులు కూడా ఇవ్వకపోవడంతో "ముందు నుయ్యి వెనుక గొయ్యి" అన్న చందంగా తయారైంది. నెలాఖరు నాటికి సర్వే పూర్తి కావడం కష్టంగానే ఉండగా పంచాయితీ కార్యదర్శులు, పనిచేసే సిబ్బందికి సర్వే కీలకంగా మారగా మండల స్థాయిలో ఎంపిడిఓ ఎం.చంద్రమౌళి, తహశీల్దార్ ఏ. వనజ, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి పర్యవేక్షిస్తుండగా కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ డివిజన్ పరిధిలో సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు జాప్యంకు గల కారణాలను అడిగి తెలుసుకుంటున్నారు. మండల స్థాయి అధికారులు కూడా గ్రామాలకు వెళ్ళి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీచేస్తుండగా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు కొందరు దూర ప్రాంతాల్లో ఉండి సంక్రాంతి పండుగ నాటికి వస్తామని సిబ్బందితో కబుదు పంపుతుండగా సర్వే ప్రక్రియ మరో రెండు రోజుల్లో పూర్తవుతుందా అని ప్రశ్నార్ధకంగా మారింది.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంలో రాంరెడ్డి గోపాల్‌రెడ్డి

*కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

సాతానిగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్స వంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీక్షపరులను అభినందించారు.తొలుత పూజా కార్యక్రమాలను వారు నిర్వహించారు.ఈ మహోత్స వంలోఅయ్యప్ప గురు స్వాములు,కన్య స్వాములు,గ్రామస్తులు సత్తిబాబు యాదవ్,బాబు,పొదిలి నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ౹,10,016 విరాళం



*సత్తుపల్లి డిసెంబర్ 29 ప్రభాతవార్త*

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీ ఏడవ వీధిలో నూతనంగా నిర్మితమవుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామ వాస్తవ్యులు ఎస్ హరికృష్ణ రెడ్డి సతీమణి నాగరాణి లు ఆలయ నిర్మాణానికి ఇస్తామని ఆలయ కమిటీకి వాగ్దానం చేశారు. అదేవిధంగా సత్తుపల్లి జేవిఆర్ఓసి పనిచేస్తున్న ఆపరేటర్ టి రాంబాబు సతీమణి పద్మ లు వక్ష స్థల పంచలోహ ఆభరణానికి రూ11,116 లు ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీకి వారు వాగ్దానం చేశారు. గతంలో ఈ దంపతులు రూ5,116 లు విరాళంగా ఇచ్చియున్నారు. వీరిని వీరి కుటుంబాన్ని వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు రాగాల చంద్రారెడ్డి విరాళాలు ఇవ్వటానికి ముందుకు వచ్చిన దాతలకు స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు.

## తల్లాడలోనే గ్రీవెన్స్ డే

*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరుగు గ్రీవెన్స్ కార్యక్రమం ఇప్పుడు మండల తహశీల్దార్ కార్యాలయంలోనే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఏ.వనజ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం గం. 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో జరుగు కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, కావున మీ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తులు ఇవ్వొచ్చునని తహశీల్దార్ తెలిపారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

*వేంసూర్,డిసెంబర్ 29 ప్రభాతవార్త.*

వేంసూరు మండలంలోని వేంసూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న షేక్.షరీఫ్ జిల్లాస్థాయిలో లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం పొంది,రాష్ట్రస్థాయి హనుమకొండలో జరిగే అథ్లెటిక్ పోటీకి ఎంపికయ్యాడు.అతని విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు





సుధాకర్ రెడ్డి వం రి యఁ ఖ ఎి . డి రమాకుమారి పాంఁ శా ల ఉ పా ధ్యా యఁ ు ల ం ( గా వ ం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మరియు కుంచపర్తి గ్రామం నుండి వి.వేణు షాట్ పుట్ లో జిల్లా ద్వితీయ స్థానం సాధించి,రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు.వీరిద్దరూ డిసెంబర్ 31 వ తారీఖు మంగళవారం రోజు రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.

## హెడ్మాస్టర్‌పై దాడి హేయమైన చర్య

**మహబూబాబాద్ రూరల్,డిసెంబర్29,ప్రభాతవార్త:**



రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ హైస్కూల్లో గెజిటెడ్ హెడ్మాస్టర్ కంబాల రాములపై మతోన్మాదులు అయ్యప్ప భక్తుల ముసుగులో ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కల్లెం వీరారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న విద్యార్థులను లెక్కలు చేయమని అడిగే క్రమంలో సరిగా సమాదానం చెప్పనందున అయ్యమాల వేసుకున్న 9వ తరగతి విద్యార్థిని పక్కకు నిలబెట్టగా కాలితో తన్నాడని దుష్ప్రచారం చేసి ప్రణాళిక ప్రకారం విదుల్లో ఉన్న హెడ్మాస్టర్‌పై దాడి చేసి క్షమాపణ చెప్పినా వినకుండా అక్కడున్న మాల ధరించిన అయ్యప్ప భక్తులు, విద్యార్థి కాళ్ల మొక్కించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇట్టి సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమ గోవర్ధన్, కొమిరె ఉప్పలయ్య, గొర్రె శ్రీనివాస్, సురేందర్, హెచ్.లింగ్య, గుంజె హన్మంతు, మునిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఇంటింటా సర్వే

**కురవి,డిసెంబర్29,ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా ఆదివారం మండలంలోని బలపాల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్న మాట్లాడుతూ దివ్యాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా నేటికి పెన్షన్ అందలేదన్నారు. ఆసరా పెన్షన్‌లు, రేషన్‌కార్డులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామిలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాలోత్ కిషన్, మోహన్, గోపి, వెంకన్న, దర్గయ్య, లాలయ్య, ఉపేందర్, వెంకటనారి, ఉపేందర్, రంగయ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు సన్మానం

**బయ్యారం,డిసెంబర్29,ప్రభాతవార్త:**



బయ్యారం ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెసర ప్రభాకర్‌రెడ్డిని వారి మిత్రబృందం ఆదివారం ఘనంగా సన్మానించారు. గుర్రం వెంకటరెడ్డి, రచ్చ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవెంద్రచారి, వెంకటరెడ్డి, ఆర్.వి ప్రసాద్, వీరన్న, వెంకన్న, వెంకటాచారి, సుదర్శనాచారి, శ్రీనివాస్, రాధకృష్ణ, గోపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకన్న, నారాయణరెడ్డి, జంగిలి రమేష్, మౌల, కృష్ణయ్య, లక్ష్మయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం అందించాలి

**బయ్యారం,డిసెంబర్29,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ చేసి సామాజిక న్యాయం అందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆదివాసి హక్కుల తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం మండల అధ్యక్షుడు ఆలెం కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కుల సాధనకై తుడుందెబ్బ ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఒక కమిషన్ వేసి వర్గీకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీల పేరుతో వలసవాదులు కొంతమంది రాజకీయ, ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని ఆదివాసిలు ఇంకా వెనుకబడుతూనె ఉన్నారన్నారు. ఆదివాసిలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. వినారాణి, ఈర్ప మీనా, బొల్లి మల్సూర్ పాల్గొన్నారు.

## బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

**మహబూబాబాద్ టౌన్,డిసెంబర్29,ప్రభాతవార్త:**



సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆదివారం వినూత్న రీతిలో బోనాలు ఎత్తుకొని, వీరుని వేశంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనసు మార్చి తమను రెగ్యులర్ చేసే విధంగా చూడాలని వారు వేడుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిరవదిక సమ్మె చేస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు బోనాలతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గురించి ఆలోచించి తమ సమస్యల పరిష్కారం దిశగా కృషి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. 16కేజీబివి ప్రత్యేక అధికారులు, వివిధ విభాగాల ఉద్యోగులు, సింగర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

**బయ్యారం,డిసెంబర్29,ప్రభాతవార్త:**



ఈ నెల 20న వార్త దినపత్రికలో వచ్చిన పాత గన్ని బస్తాలతో రైతుల ఇబ్బందులు అనేక కథనానికి స్పందన లభించింది. బయ్యారం మండలంలోని 17 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాత బస్తాలు రావడంతో అవి చినిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిరిగిన బస్తాలకు అతుకులు పెట్టగా అవి కాంట సమయంలో కొంత జారి తూకం తక్కువ వస్తుందని రైతులు ఆందోళన చెందగా వార్త దినపత్రికలో కథనాన్ని ప్రచురించడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కొత్త బస్తాలను సరఫరా చేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ వార్త దినిపత్రిక విలేఖరికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో లయన్ కంటి ఆసుపత్రి వైరా వారి సహకారంతో ఆదివారం నేలకొండపల్లి లోని గౌతమి కాన్సెప్ట్ స్కూల్ నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలో దాదాపు 250 మంది కంటి రోగులకు వైద్యులు కంటి పరీక్షలు చేసారు. వీరిలో 60 మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని గుర్తించారు. అటువంటి వారిని వైరా లోని కంటి ఆసుపత్రిలో ఆపరేషన్‌లు చేయాలని కంటి వైద్యులు నిర్ణయించారు. కంటి రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేసారు. రోగులకు కంటి వైద్యులు డాక్టర్ శ్యాంబాబు, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ వరలక్ష్మీ కంటి పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, క్యాంప్ చైర్మన్ గెల్లా జగన్‌మోహన్‌రావు, క్యాంప్ వైస్‌చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు నెల్లూరి వీరబాబు, కనపర్తి కోటేశ్వరరావు, యలమద్ది లెనిన్, కొర్లకుంట నాగేశ్వరరావు, ఈసి సభ్యులు నంచర్ల దేవీప్రసాదు, ఏటుకూరి వెంకటరామారావు, దేవరశెట్టి లక్ష్మణరావు, జివిఆర్‌గుప్తా, వాసం లక్ష్మయ్య, భవనాసి దుర్గారావు, మందడి వెంకటేశ్వర్లు, షేక్.ఖాసీం, చిట్ల భాస్కరరెడ్డి, గరిణే వెంకటేశ్వర్లు, ఎర్ర సైదయ్య, గంజికుంట్ల వెంకన్న, రేలా నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్దానిక సంస్దల ఎన్నికలలో బిజేపి గెలుపు ఖాయం

**నేలకొండపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



రాబోయే స్దానిక సంస్దల ఎన్నికలలో బిజేపి పార్టీ అత్యధిక స్దానాలను గెల్చుకోవడం ఖాయమని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి

సుధాకర్ వెల్లడించారు. మండలంలో బిజేపి పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు మరింతగా కృషి చేయాలని ఆయన చెప్పారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధేశాల మేరకు మండల బిజేపి ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి నరేందర్ పర్యవేక్షణలో మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో బూత్ కమిటీలను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో బిజేపి పార్టీ బూత్ కమిటీల ఏర్పాటుకు సహకరించిన బిజేపి నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ ్ఞతలు తెలిపారు.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతులను విజయవంతం చేయండి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమ జిల్లా అధ్యక్షుడిగా అంబాల ప్రభాకర్ (ప్రభు), ప్రధాన కార్యదర్శిగా అమూల్య లను ఎన్నుకున్నారు. ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మహా యోధుడు మందకృష్ణ మాదిగ నేతృత్యంలో మాదిగల సత్తా ఏంటో వర్గీకరణ వ్యతిరేకులకు, వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి తెలియజేయడం కోసం లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మహా కళా ప్రదర్శన ఫిబ్రవరి 3న హైదరాబాద్ లో జరుగున్నది. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కవి గాయకులు ఏపూరి సోమన్న సారాధ్యంలో ఆ మహత్తర కార్యక్రమానికి జనవరి 3 నుండి 10 జిల్లాల వ్యాప్తంగా ప్రచార రధాలు ప్రచార రథాలతో గ్రామ గ్రామాన ఉన్నటువంటి చైతన్య పరుస్తూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ అందుకనే ఉన్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలుపరిచే విధంగా శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో లక్ష డప్పులు కార్యక్రమం రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భారత్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కరీంనగర్ జిల్లా అధ్యక్షుడుగా అంబాల ప్రభాకర్ (ప్రభు) ఉపాధ్యక్షులుగా పుల్ల వెంకన్న, గసిగంటి కుమార్, కొండ్ర వెంకటస్వామి, నమిండ్ల కర్ణాకర్, ప్రధాన కార్యదర్శిగా కోటి అమూల్య, సహాయ కార్యదర్శిలుగా పుల్ల శ్రావణ్, అంబాల శ్రీరాములు, భువనగిరి బాల తిరుపతి, భక్తుల అశోక్ లను నియమించడం జరిగింది. నియమకానికి కృషి చేసిన లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్, ఒల్లాల వాణి, ఎంఎస్పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాదిగ ఎమ్మార్పీఎస్, ఉమ్మడి జిల్లా ఇంచార్జి రుద్రారపు రామచంద్ర, రాష్ట్ర నాయకులు మారపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల సాగర్, జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, తునికి వసంత్, జగిత్యాల రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచట తలలు తీసి తలలు పెట్టబడును

**మీరా కుటుంబంలో జన్మించలేదా..**

**డోంట్ వర్రీ అది మేం చూసుకుంటాం**

**మీపేర్లు చేర్చి "ఎఫ్‌ఎంసి" జారీ చేసేస్తాం**

**1/70 కి నిప్పుపెట్టి అది బూడిద కాగానే దాన్ని తొలగించేస్తాం**

**దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో ఇదీ బరితెగింపు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

దమ్మపేట మండలం మందలపల్లి కి నైరుతి దిక్కులో ఓ ప్రధాన రెవెన్యూ గ్రామం ఉన్నది. ఇక్కడ నివసించే ఓ గిరిజనేతర కుటుంబం 1/70 నిబంధనలకు విరుద్ధంగా మరో గిరిజనేతర రైతు నుంచి నాల్గు సర్వే నెంబర్లలో 13ఎకరాల పైచిలుకు భూమిని కొనుగోలు చేశారు. 1970 ఫిబ్రవరి 3 వ తేదీ తరువాత ఏజన్సీలో నాన్‌ట్రైబ్స్ మధ్యన భూక్రయవిక్రయాలు నిషేధం కదా. మరి ఈ భూమిని కొన్నవాళ్ళ పేరుతో రికార్డు మారాలంటే ఎలా ? పట్టాదారు కుటుంబంలోని వారసులకు మాత్రమే మ్యుటేషన్ పొందే అర్హత ఉంది. కొనుగోలు చేసిన వారు ఆ కుటుంబ సభ్యులు కారాయే. ఏం చేయాలి..ఈ ఆస్థిని కొనుగోలుదార్ల పేరుతో ఎలా మార్చుకోవాలి. వాళ్ళు ఇదే సందిగ్ధంలో తలమునకలౌతుంటే 2022 సంవత్సరంలో ఇక్కడ పనిచేసిన ఓ తహశీల్దార్.,ఓ ఆర్ఐ లు సంయుక్తంగా వాళ్ళకి ధైర్యం చెప్పారు. "మీరెందుకు మథన పడతారు..మేం తలలు తీసి తలలు పెట్టేస్తాం కదా" అని ఓదార్చారు. ఓ చక్కని మారా ్గన్ని వెదికి పెట్టి.,పట్టాదారు కుటుంబంలోని పలువురు వారసుల జాబితాతో పాటుగా, ఎవరైతే 1/70 కి విరుద్ధంగా కొనుగోలు చేశారో వాళ్ళని కూడా చేర్చి జాయింట్‌గా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ఎంసి) జారీచేసి పారేసి, ఆ బోగస్ సర్టిఫికెట్ ఇచ్చిన వెన్నుదను ్ను తో ఇంచక్కా "పార్టేషన్" ధారాధత్తం చేసినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. దొంగ సర్టిపికెట్ ఎప్పటికైనా తమ మెడలో త్రాచుపామే అనుకున్నారో ఏమో.,దాంతో పనికాగానే ఆన్‌లైన్‌లో దాని ఆనవాళ్ళు చెరిపిపారేశారట. ఎంత తెంపరి తనం.,ఎంత అవినీతి.,దగాకోర్ ధరణి చూపిన తప్పుడు మార్గం కాదిది. ఏ ఆధారంతో దమ్మపేట కార్యాలయం కుటుంబ సభ్యులు కాని పరాయివాళ్ళని తెచ్చి, పట్టాదారు కుటుంబ సభ్యులుగా చేసిందో "సిబిసిఐడి" విచారణ జరిపితే గానీ పాపం పండదు. "హిందూ వారసత్వ చట్టమని" మనకోటి ఉందనే విషయమైనా తెలియని వీళ్ళకి ఈ ఉద్యోగాలను ఇచ్చిన వాళ్ళని తన్నాలి. క్లాస్-1, క్లాస్-2, క్లాస్-3 వారసత్వాలను తహశీల్దార్లు పరిగణలోకి తీసుకుంటారు. ఏ వారసత్వ ధృవీకరణ కావాలన్నా, సంబంధిత తహశీల్దార్ నుంచి ఆయా మండలాల పరిధిలోని పౌరులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటే, ఎన్నో కోణాల్లో విచారణలు చేసిన తరువాత మాత్రమే ఆ సర్టిఫికెట్లు జారీ అవుతాయనే విషయం తెలియంది కాదు. న్యాయమైన కేసుల్లో కూడా రెవెన్యూ వాళ్ళు ముప్పుతిప్పలు పెట్టి ఓ పట్టాన సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏడిపించుకుతినే వీళ్ళు ఇలాంటి విషయాల్లో మాత్రం బరితెగించి తమ ఉద్యోగ ధర్మాన్ని తాకట్లు పెట్టేస్తున్నారు.

**న్యాయమైన కేసుల్లో పాపం మూట కట్టుకుంటున్నారు**

సాయనరావుపాలెం-జగ్గారం గ్రామాల్లోని పలు గౌరవ కుటుంబాలకు చెందిన పట్టా భూముల్లో ఏదేని చిన్నచిన్న సవరణలుంటే వాటిని సరిచేయడానికి "నీల్గుతూ" అంత పెద్దవ్యక్తులను సయితం కార్యాలయం చుట్టూ కాళ్ళరిగేలా తిప్పుకుంటున్నారు. వారి తల్లిగారివో సతీమణివో ఏవో పేర్లకు సంబంధించి పహణీల్లో చిన్నచిన్న సవరణలు అంతే. సాయనరావుపాలెం భూముల విషయంలో 2022 లో ఆ ఆర్ఐ పొజిషన్ ర్యాటిపై చేశారు. రెండేళ్ళ గడిచేసరికి ఈ పొజిషన్ ని మాయం చేసేయడంతో., బాధితులు నేడు మీ పాపాల పుట్టల్ని తవ్వుతు న్నారు. మీరు లక్షలు తిని తప్పులు చేశారు. న్యాయమైన కేసుల్ని కూడా పరిష్కరించాలి కదా. ఇందులోనూ గడ్డితినాలని చూసి వేధిస్తే ఈ రోజున మిమ్మల్ని కాపాడేవాళ్ళు లేకుండా పోతు న్నారు. మనసు నొచ్చుకున్న వారు ఊరికే వదిలి పెట్టే పరిస్థితి లేదు.

పత్రికల్లో వార్తలు రాయి ంచడం కాదు. మీ వ్యవహారాలపై ఎల్‌టిఆర్ లేదా హైకోర్టులను ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నారు. మీ ఉద్యోగాలకు ఏదైనా ఇబ్బంది కలిగి తే మీ కుటుంబం కూడా బాధపడు తుంది.

అందరూ సంతోషంగా ఉండాలని మీరు అను కోపోవడం వల్లనే ఈరోజు మీ హయాం నాటి లావాదేవీలను తవ్వుతున్నారు. తస్మాత్ జాగ్రత్త.

# ఆదివాసీ సాంప్రదాయాలు ప్రపంచానికి తెలిసేలా కృషి చేయాలి

**-గిరిజన ఆహార పదార్థాలు అమ్ముకోవడానికి 40 స్టాల్స్ ఏర్పాటు**

**-వచ్చేనెల 5వ తేదీ నుండి కరపత్రాలు, బుక్ లెట్స్ పంపిణీ చేయాలి**

**-తెలంగాణ, ఆంధ్ర ఐటిడిఏ పీవోలతో కలెక్టర్ గోదావరి నది ఒడ్డున పర్యటన**





భద్రాచలం, ప్రభాతవార్త :

ఆదివాసి గిరిజనులు ఎక్కువ శాతం నివసి స్తున్న జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లి గిరిజనుల ఆచార వ్యవహా రాలు గిరిజనుల సంస్క ృతి సాంప్రదాయాలు భద్రాచలంకు వచ్చే భక్తులకు తెలియజేసి వారి ద్వారా ప్రపంచ స్థాయిలో భద్రాచలం పేరు మారుమోగేలా కృషి చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాల పక్కన టూరిజం స్పాట్ గా నిర్మిస్తున్న రివర్ సైడ్ క్యాంపెనింగ్, గిరిజన కల్చర్ స్టాల్స్ ఏర్పాట్ల నిర్మాణం పనులను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, చింతూరు ప్రాజెక్టు అధికారి అపూర్వతో కలిసి ఆయన ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 09, 10 తేదీలలో జరిగే సీతారామచంద్రస్వామి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున ఈ జిల్లా యొక్క సంస్క ృతి సాంప్రదాయాలు పర్యాటక దర్శనీయ స్థలాలు తెలిసే విధంగా ముఖ్యంగా గోదావరి కరకట్ట ప్రదేశాలలో రివర్ ఫెస్టివల్ తరహాలో భక్తులకు కనువిందు కలిగేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వచ్చిన భక్తులు వసతి కొరకు అన్ని సౌకర్యాలతో ట్రైబల్ కు సంబంధించిన పాతకాలపు నివాసాలు ఏర్పాటు చేసి వారికి సంబంధించిన సాంప్రదాయమైన వివిధ రకాల నృత్యాలతో పాటు ఆదివాసి సాంప్రదాయక వంటకాలు, వెదురు క్రాఫ్ట్ కడాఖండాలు టూరిస్టులకు అందుబాటులో ఉండేలా వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు సాయంత్రం పూట గిరిజన కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని, టూరిస్టులు సరదాగా సేదతీరి ఫోటోలు దిగడానికి సెల్ఫీ పాయింట్ రివర్ క్యాంపైనింగ్ దగ్గర ఏర్పాటు చేయాలని, నాయక్ పోడు, కోయ తెగ, వడ్డరి, కుమ్మరి, మేదరి, క్రాప్స్ వస్తువులతో పాటు గిరిజన వంటకాలు, తేనె మరియు తాటి బెల్లం, రాగి జావా, జొన్న జావా వివిధ రకాల న్యూట్రిషన్ కి సంబంధించిన ఆహార పదార్థాలు గిరిజనులు అమ్ముకొని ఉపాధి పొందడానికి 40 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాల్స్ లో ప్లాస్టిక్ వినియోగం లేకుండా ప్రతీది పేపర్ బ్యాగులు పేపర్ కప్పులు పేపర్ ప్యాకింగ్ ను మాత్రమే వాడాలని, వచ్చే నెల 8వ తారీఖు నుండి ఈ యొక్క ప్రక్రియ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రివర్ ఫెస్టివల్ కార్యక్రమం వచ్చే సంవత్సరం మార్చి వరకు కొనసాగిస్తామని, మరల నవంబర్ నుండి ప్రారంభించి ఆరు నెలలపాటు జరిగేలా ప్రణాళి కల రూపొందిస్తామని అన్నారు. బొజ్జుగుప్ప గ్రామంలోని పర్యాటక కేంద్రానికి పర్యాటకులు వెళ్లే విధంగా వచ్చేనెల 5వ తేదీ నుండి కరపత్రాలు, బుక్ లెట్స్ పంపిణీ చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఇరిగేషన్, ఐటీడీఏ అధికారులు సమన్వయంతో ఈ యొక్క కార్యక్ర మాన్ని విజయవంతం అయ్యేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయ న అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ అహ్మద్, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంక టేశ్వరరావు, ఏ సి ఎం ఓ రమణయ్య, మ్యూ జియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపిఎం జగదీష్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి మహోత్సవాల వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

**-పర్ణశాలలో జరిగే తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించిన ఈవో రమాదేవి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో జరిగే వైకుంఠ ఏకాదశి మహోత్సవాల వాల్‌పోస్టర్‌లను భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ సిబ్బంది ఆదివారం ఆవిష్కరించారు. పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా జనవరి 9న పర్ణశాలలో పవిత్ర గోదావరి నదిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, 10వ తారీఖు ఉదయం స్వామి వారి ఉత్తరద్వార దర్శనంకు భక్తులను ఆహ్వానిస్తూ ఈ గోడపత్రికలను ఆవిష్కరించారు. వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు పర్ణశాలలో జరుగుతున్న తీరు భక్తులందరికి తెలియజేసే విధంగా అన్ని గ్రామాల్లో ఈ వాల్‌పోస్టర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పర్ణశాలలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనానికి విచ్చేసి శ్రీసీతారామచంద్రస్వామి వారి కృపకు పాత్రులవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్‌కుమార్, భవాని రామకృష్ణ, కిషోర్, పర్ణశాల ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ జాతర పనులు ముమ్మరం

**-ఆలయ పరిసర ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించిన దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవ ఏర్పాట్లు ఆలయ కమిటీ ముమ్మర పరిచింది. 03.02.2025 నుంచి 11.02.2025 వరకు 9 రోజుల పాటు అమ్మవారి 23వ జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను భక్తులకు సదుపాయాలను కల్పించే విధంగా పనులను ముమ్మర పరిచింది. ఇదిలా ఉండగా ... దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని జాతరకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర 9 రోజులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల కళావేదిక వద్ద పరిసరాలు పరిశుభ్రం చేసే పనులను తహసిల్దార్ ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం బాత్రూంలో టాయిల్స్ ఏర్పాటు చేయుట, నీటి సదుపాయం కోసం పైపులైన్ ఏర్పాటు, ఆలయ సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వద్ద బాత్రూంలకు కావాల్సి న నీటి వసతి, బస్టాండ్‌ను రంగులతో అలంకరించే పనులు ముమ్మర పరచాలని, దుకాణ సముదాయాల ఏర్పాట్ల కోసం కేటాయించిన స్థలాన్ని శుభ్రపరచాలని ఆయన తగు సూచనలు, సలహాలు చేశారు. జాతర విజయవంతం చేయుటకు ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందిస్తానని ఆలయ కమిటీకు ఆయన హామీ ఇచ్చారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేసి ఆలయ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యుడు కెల్లా వేణుగోపాల్, ముసలి రాంబాబు, కోర్సా అశోక్‌కుమార్, తాళ్ళపూడి నాగేశ్వరరావు, పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.